జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## చిన్నారికి "చరణి"గా నామకరణం చేసిన చంద్రబాబు

కుప్పం,మహానాడు:



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా కుప్పంలో రెండవ రోజు పర్యటనలో భాగంగా బుధ వారం ఆర్ & బి అతిథి గృహంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలంనకు చెందిన సుధాకర్, ప్రియ దంపతుల రెండవ కుమార్తె చిన్నారికి నామకరణం చేయ వలసిందిగా కోరగా... చంద్రబాబు నాయుడు, ముద్దులొలికే చిన్నారిని తీసుకొని "చరణి"గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

- టీడీపీ ఎన్డీఏలో ఉన్నా కొనసాగుతున్న జగన్ బంధం
- రేపు రాజ్యసభలోనూ ఎన్డీయేతోనే ప్రేమాభిషేకం
- జగన్‌కు కేంద్రరక్షణ కవచం లభించినట్లే
- స్పీకర్ ఎన్నికతో బయటపడ్డ 'దత్తపుత్ర' అనురాగం
- ఐదేళ్లుగా ఒక్కసారీ కోర్టుకు హాజరుకాని రికార్డు
- ఈ మద్దతుతో ఇక జగన్ సేఫ్ పాలిటిక్స్
- రాష్ట్రంలోనూ సీఎంఓ సహా జగన్‌భక్త అధికారులకు పోస్టింగులు



# ఆడు.. మగాడ్రా బుజ్జీ!

(మార్తి సుబ్రహ్మణ్యం)

"నేను నీకు తాళి కట్టాను. నిజమే. తనతో సంసారం చేయడం అనివార్యం. అది నా ధర్మం. నీ కంటే ముందే నా జీవితంలోకి వచ్చిన ఆమెకు అన్యాయం చేయలేను. నువ్వే విశాల హృదయంతో ఆలోచించి ఓ నిర్ణయానికి వస్తే మంచిది" అప్పుడెప్పుడో బ్లాక్ అండ్ వైట్‌లో అక్కినేని తన భార్యనుద్దేశించి వాడిన డైలాగిది.

బీజేపీ–వైసీపీ రాజకీయ బంధం కూడా సేమ్ టు సేమ్ అలాగే కొనసాగుతోంది. బీజేపీ కూడా.. "నువ్వు నాకు తలాక్ చెప్పిన తర్వాత ఆదుకున్న వాడు జగన్. నువ్వు ఇప్పుడు మళ్లీ వచ్చావు. కానీ జగన్ అప్పటినుంచీ నన్నే నమ్మి బంధం కొనసాగిస్తున్నాడు. కాబట్టి అధికారంలో ఉన్న నువ్వు కావాలి. అలాగే సీట్ల బలం ఉన్న జగనూ కావాలి. మీ రాష్ట్రంలో మీరిద్దరూ నాకు రెండు కళ్లు. అధికారంలో ఎవరున్నా మీ సీట్లన్నీ నావే. కాబట్టి జగన్ నాపై వలపు బాణం విసిరినా నువ్వేమీ రోషానికి గురికావద్దు. ఒకసారి నా పరిస్థితి కూడా ఆలోచించు" అన్నట్లుగానే ఉంది.

అప్పట్లో జగన్‌ను దత్తపుత్రుడిగా అభివర్ణించిన కమలనాథులు.. తన ఎన్డీయే మిత్రుడి చేతిలో ఓడినప్పటికీ, ఆ దత్త ప్రేమను ఇంకా కొనసాగించడమే ఆశ్చర్యం. అందుకు లోక్‌సభ

స్పీకర్ ఎన్నిక బంధమే నిలువెత్తు నిదర్శనం. బహుశా టీడీపీ మౌనం కూడా అంగీకారంగానే భావించినట్లుంది.

బీజేపీ నోరు తెరిచి మద్దతు కోరడమే ఆలస్యం. వెంటనే మద్దతు ప్రకటించి, తన 'దత్తప్రేమ' నిరూపించుకున్న జగన్ తెలివిని మెచ్చుకోకుండా ఉండలేం. ఒకవైపు రాష్ట్రంలో ఘోరంగా ఓడినా.. రాజ్య సభలో తనకున్న సంఖ్యాబలంతో చక్రం తిప్పుతూ, కోర్టుకు హాజరు కాకుండా, భవిష్యత్తులో మరిన్ని కేసులు మెడకు చుట్టుకోకుండా.. మరో ఐదేళ్లు సేఫ్ పొలిటికల్ గేమ్ కోసం, కేంద్రరక్షణ కవచంలోకి వెళ్లిన జగన్‌ను.. 'ఆడు మగాడ్రా బుజ్జీ' అనడంలో తప్పేమీలేదు.

అంతేనా? గత ఎన్నికల్లో మా పార్టీ కార్యకర్తలంతా వైసీపీకి ఓటువేసి గెలిపించారని సగర్వంగా ప్రకటించిన తన విధేయుడిని కేంద్రమంత్రిని చేశారు. తనను రచ్చబండతో రోజూ దుంపతెంచిన రఘురామకృష్ణంరాజుకు బీజేపీ టికెట్ లేకుండా చేశారు. సరే.. ఇవన్నీ జగనన్న సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఘనకార్యాలనుకోండి. దానికి కారణం దత్తప్రేమ అన్నది మనం మనుషులం అన్నంత నిజం.

కానీ తాను గద్దె దిగినప్పటికీ.. తన

మిగతా.. 2లో

## సింపుల్ గవర్నమెంట్....
# ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం

- అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలి
- కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు
- రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తివేయండి
- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుండే శ్రీకారం
- రానున్న రోజుల్లో కుప్పంలో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులు
- సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

కుప్పం,మహానాడు:

పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం



వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం.. పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తాం అన్నారు.

దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్...

మిగతా.. 2లో

## డయేరియా విజృంభణ

అమరావతి:,మహానాడు:

ఏపీలో డయేరియా వేగంగా విజృంభిస్తోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి భారీగా డయేరియా కేసులు నమోదవుతున్నాయి. రోజుకు 10 వరకు డయేరియా కేసులు నమోదవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రిలో జాయిన్ అవుతున్నారు.









## ఆంధ్రుల సెంటిమెంట్‌ను గౌరవించండి
# విశాఖ ఉక్కును కాపాడండి

- వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలో పెట్టేందుకు కేంద్ర మంత్రితో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చర్చలు
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కుమార స్వామి

న్యూఢిల్లీ, మహానాడు:

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ బిజెపి శాఖ నడుం బిగించింది. ఢిల్లీలో ఏపీ బిజెపి పావులు కదిపింది. ఈమేరకు ఒక యాక్షన్ ప్లాన్ ను తయారు చేసి కేబినెట్ మంత్రి కుమార స్వామితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో, బీజేపీ ప్రతినిధి బృందం సమావేశమైంది.

గతంలో ఇచ్చిన వినతి ఆధారంగా అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కేంద్ర మంత్రి కుమార స్వామి బిజెపి నేతలకు వివరించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో నుండి వచ్చిన ఒక భారీ

మిగతా.. 2లో




## ఈవీఎంలు పగులకొట్టారో..
# తస్మాత్ జాగ్రత్త!

- ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారికి శిక్ష తప్పదు
- పిన్నెల్లి అరెస్టు అందుకు నిదర్శనం
- భారత ఎన్నికల సంఘం

అమరావతి జూన్ 26,మహానాడు:

ఎన్నికల ప్రక్రియకు విఘాతం కల్పించే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇందుకు మాచర్ల మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉదంతమే నిదర్శమని తెలిపింది.

ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి ముందస్తు బెయిల్ పిటిషన్ను నేడు ఏపీ హైకోర్టు కొట్టి వేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు చేసిన సంద ర్భంగా భారత ఎన్నికల సంఘం స్పందించింది. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు శాంతి యుతంగా నిర్వ హించే విషయంలో భవిష్యత్తులో ఇంక ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయరనే

మిగతా.. 2లో

# పిన్నెల్లి అరెస్ట్

- బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన హైకోర్టు
- నర్సరావుపేట సబ్‌జైలుకు తరలింపు

అమరావతి,మహానాడు:

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా ఆయన బెయిల్ పిటి షన్లు హైకోర్టు కొట్టివేడంతో రంగంలోకి దిగిన పోలీసులు పిన్నెల్లిని అరెస్టు చేశారు. మాచర్ల మాఫియా రాజు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాపం పండింది. అరాచకానికి, గూండా యిజానికి పెట్టింది పేరైన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ఎన్నికల వేళ సృష్టించిన దౌర్జన్యకాండపై ఎట్టకేలకు ఆయన్ని పోలీసులు అరెస్టు చేశారు.

వాస్తవానికి ఈవీఎం ధ్వంసం సహా వివిధ కేసుల్లో గత నెలలోనే ఆయన్ని పోలీసులు అరెస్టు చేయాల్సి ఉండగా హైకోర్టును ఆశ్రయించడంతో జూన్ ఆరు వరకు ఆయనకు తాత్కాలిక ఊరట లభించింది. తాజాగా ఆయన బెయిల్ పిటిషన్లు హైకోర్టు కొట్టివేడంతో రంగంలోకి దిగిన పోలీసులు పిన్నెల్లిని అరెస్టు చేశారు.

ఎన్నికల సమయంలో అరాచకాలకు పాల్పడిన పిన్నెల్లిపై నమోదైన నాలుగు కేసులలో అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించిన విషయం తెలిసిందే.


మిగతా.. 2లో

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించండి

- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలి
- జాతీయ రహదారుల పనులు వెంటనే ప్రారంభించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మహానాడు:

ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్



గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు.

ఈసందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర విషయాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్–తూప్రాన్–గజ్వేల్–జగదేవ్‌పూర్–


మిగతా.. 2లో


అధ్వాన స్థితిలో 9వేల 80 కి.మీల రోడ్లు
3లో


రెవిన్యూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ సెల్
3లో


కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు?
3లో


బండెక్కిన సవితమ్మ
3లో


జగన్.. నీది అజ్ఞానమా? దురంహకారమా?
4లో


తలిదండ్రులూ.. మీ పిల్లలను ఓ కంట కనిపెట్టండి
6లో


సంక్షేమాన్ని పరుగులు తీయిస్తాం..
6లో


మీరు పడ్డ కష్టాలన్నీ నాకు గుర్తున్నాయి..
9లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024



## సింపుల్ గవర్నమెంట్....

# ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం

(మొదటిపేజీ తరువాయి..)

ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు...ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంబోతుంది అని సీఎం అన్నారు. అధికారులు ఫిజికల్... వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలి అని అన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్‌లతో సైరన్ మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పాను అన్నారు. అధికారుల కూడా ఫాస్ట్‌గా రియాక్ట్ అవ్వాలి... ఎఫెక్టివ్‌గా కార్యక్రమాలు ఉండాలి అని సీఎం సూచించారు.

కుప్పం అతిధి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు.

సమీక్షలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయండి. రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. గత 5 ఏళ్ల అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు. కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రణాళికలు సిద్ధం చేయండి...మార్పు కనిపించాలి

"నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండి. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం అని అన్నారు.

యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రాణాలిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడం పై దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని... నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలి అని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు



బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. గుమ్మళ్ల సృజనకు వేద పండితులు ఆశీర్వచనం అందించిన అనంతరం కలెక్టర్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందిస్తున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామారావు

## ఆంధ్రుల సెంటిమెంట్‌ను గౌరవించండి

# విశాఖ ఉక్కును కాపాడండి

(మొదటిపేజీ తరువాయి..)

పరిశ్రమ. అందువల్ల ఆంధ్రుల సెంటిమెంట్‌ను గౌరవవిస్తు నిర్ణయం ఉండాలన్న విషయాన్ని మంత్రి వద్ద ప్రస్తావించారు.

స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహిస్తు లాభాల బాటలోకి తీసుకుని వచ్చే కోణంలో మాత్రమే విధానాలు ఉండాలన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి వద్ద ప్రస్తావించారు. స్టీల్ ప్లాంట్‌కు పూర్వవైభవం తీసుకుని వచ్చేందుకు, అవసరమైన అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమారస్వామి సాను కూలంగా స్పందిస్తూ.. అధికారులతో కూలంకుషంగా చర్చలు జరిపిన తరువాత ఇదే విషయం పై రెండు మాసాల్లో మరోమారు ఒక సమావేశం నిర్వహించుకుందామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి హామీ ఇచ్చారు. ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాధ రాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ విషయంలో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

# ఈవీఎంలు పగులకొట్టారో.. తస్మాత్ జాగ్రత్త!

(మొదటిపేజీ తరువాయి..)

ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

ఈవీఎం డ్యామేజ్‌కు కారణమైన ఎమ్మెల్యేను అరెస్టు చేయడంతో ఈసీఐ ఆదర్శప్రాయమైన చర్యకు తార్కిక ముగింపు లభించింది. హోదాతో సంబంధం లేకుండా ఎవరూ చట్టానికి అతీతులు కాదనే సూత్రాన్ని ఇది బలపరుస్తుంది. ఈసీఐ ఎన్నికల ప్రక్రియను పరిరక్షించ డానికి కట్టుబడి ఉంది మరియు ప్రజాస్వామ్యాన్ని బెదిరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవటం ఎంతో ఆవశ్యకం. ఈవీఎంలను డ్యామేజ్ చేసిన వారిని అరెస్టు చేయడం అనేది ఎన్నికల సమగ్రతను కాపాడుకోవడంలో ఈసీఐ అంకితభావానికి ఒక నిర్దిష్ట ఉదాహరణ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13 వ తేదీన జరిగిన ఎన్నికల సందర్భంగా మాచర్ల అసెంబ్లీ నియోజక వర్గంలోని రెంటచింతల మండలోని పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్ నెం.202లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డి ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనను భారత ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. శాసనసభలో సిట్టింగ్ సభ్యుడు (ఎమ్మెల్యే) ఉద్దేశ పూర్వ కంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) ధ్వంసం చేయడం నేరపూరిత చర్యగా మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియపై జరిగిన ఘోరమైన దాడిగా కూడా ఈసీఐ పరిగణించింది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుతమైన మరియు న్యాయమైన ఎన్నికలను నిర్వహించడానికి ఈవీఎంలు మూల స్తంభాలు. అటువంటి ఈవీఎంలను పాడు చేయడం వల్ల ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రత దెబ్బ తింటుంది, ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంది మరియు ఎన్నికల ఫలితాల చట్టబద్ధతపై సందేహాన్ని కలిగిస్తుంది.

దేశంలో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించాల్సిన భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ సంఘటనను చాలా తీవ్రంగా పరిగణించింది. ఆదర్శప్రాయమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వీడియో ఫుటేజ్ లను పరిశీలించిన తర్వాత, ఎమ్మెల్యేను తక్షణమే అరెస్టు చేయాలని మే 21న ఈసీఐ ఆదేశించింది. ఈ సందర్భంగా మాచర్ల మాజీ సిట్టింగ్ ఎమ్మెల్యే పై పోలీసులు కేసు నమోదు చేశారు.

నమోదైన ఈ కేసు నుండి తప్పించుకునేందుకు నిందితులు ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పిటిషనను దాఖలు చేయడం జరిగింది. ఏపీ హైకోర్టు నేడు ఆ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయంతో ఈవీఎంల ధ్వంసానికి పాల్పడిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులు నేడు అరెస్టు చేయడం జరిగింది.

# ఆడు.. మగాడ్రా బుజ్జీ!

(మొదటిపేజీ తరువాయి..)

'అధికార భక్త గణాని'కి పోస్టింగులు ఇప్పించుకోవడంలో, జగన్ తన నెట్‌వర్క్ ఏమిటన్నది చెప్పేశారు. మునుపటి ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్ర బాబును ఏడిపించి, చివరకు ఆయనను తన చాంబరులోనే బైఠాయించేలా చేసిన గోపాలకృష్ణ ద్వివేదీకి, అదే బాబు కొలువులో ఠక్కున పోస్టింగు ఇప్పించుకున్న ఘనత జగన్‌బాబుది. సరే..దానిపై టీడీపీ సోషల్‌మీడియా సైనికులు అంతెత్తున ఎగిరి, బాబును అవమానించిన ద్వివేదికి పోస్టింగ్ ఎవరిచ్చారు? ఎలా ఇచ్చారంటూ గత్తర చేయడం.. దానితో వెంటనే నాలిక్కరుచుకుని, ద్వివేదీని జీఏడీలో రిపోర్టు చేయమనడం చకచకా జరిగింది. నియమించడం ఎందుకు? తొలగించడం ఎందుకు? అసలు బాబును అవమానించిన ద్వివేదీకి, ఆయనకు చెప్పకుండా పోస్టింగు వేసింది ఎవరన్నది ఇక్కడ ప్రశ్న.

అంతేనా.. తన పార్టీ లీగల్‌సెల్‌ను జాగ్రత్తగా చూసుకున్న మహిళానేత భర్తను, ఏకంగా సీఎంఓలో చేర్చడంలో జగన్ తెలివి అమోఘం. ఇక మూడు రాజధానుల కేసులో సంతకం చేసి.. దొంగ ఓటర్లపై టీడీపీ-జనసేన ఇచ్చిన ఫిర్యాదుకు కేవలం పావుగంట మాత్రమే కేటాయించడమే కాకుండా.. తన ఆదేశాలు పాటించి కోర్టు ధిక్కార నేరానికి పాల్పడి, సామాజిక సేవ శిక్షకు గురైన అధి ,కారికి, రాష్ట్రంలోనే అతి పెద్ద దేవాలయానికి ఈఓగా ఇప్పించు కోవడంలో జగన్ తెలివి అమోఘం.

వైకాపా జమానాలో చక్రం తిప్పిన పెద్దిరెడ్డి ఆదేశాలు పాటించే అధికారికి గోదావరి జిల్లాలో ఒక జిల్లాకు కలెక్టర్‌గా.. సీఎంఓలో హవా సాగించిన ధనుంజయరెడ్డి ఆదేశాలు పాటించిన మరో అధి కారికి రాయలసీమలో ఒక కీలక జిల్లాకు కలెక్టర్‌గా.. ఎన్నికల సమ యంలో వైసీపీ అభ్యర్థుల అరాచకాలు అడ్డుకున్న యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను, నానా యాతనకు గురిచేసిన అధికారికి కీలకమైన జిల్లాకు కలెక్టర్‌గా పోస్టింగు ఇప్పించుకున్న జగన్‌ను మెచ్చుకోకుండా ఎలా ఉండగలం?

అంతేనా.. ఇప్పటి సీనియర్ ఐఏఎస్ అధికారి ద్వారా, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ట్రాన్స్ కో జెన్కో డైరక్టర్లుగా నియమించిన వీరభద్రారెడ్డి, ఏకేవీ భాస్కర్, ఎంవీవీ సత్యనారాయణ, రఫీ, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జయభరత్‌రావు, శ్రీనివాస మూర్తి, ప్రతాప్‌వంటి వారిని ఇంకా కొనసాగించడంలో ఒక స్పెషల్ చీఫ్ సెక్రటరీ ద్వారా జగన్ చక్రం తిప్పడాన్ని అభినందించకుండా ఎలా ఉంటాం? అందుకే.. ఆడు మగాడ్రా బుజ్జీ!

# పిన్నెల్లి అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి..)

గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసిన ధర్మాసనం నాలుగు ముందస్తు బెయిల్ పిటిషన్లు కూడా తిరస్కరించింది.

ఎన్నికల పోలింగ్ రోజు పాల్వాయిగేటు పోలింగ్ బూత్‌లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేయడంతో పాటు అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడారు. దీనిపై ప్రశ్నించిన చెరుకూరి నాగశిరోమణి అనే మహిళను దుర్భాషలాడి బెదిరించారు.

పోలింగ్ మరుసటిరోజు పిన్నెల్లి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అనుచరులతో కలిసి కారంపూడిలో విధ్వంసం సృష్టించారు. సీఐ టీపీ నారాయణస్వామిపై దాడిచేసి గాయపరిచారు. వీటన్నింటి మీదా పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన నాలుగు పిటిషన్లు జూన్ 20న హైకోర్టులో వాదనలు ముగియగా ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. ముందస్తు బెయిల్ నిరాకరించిన నేపథ్యంలో పిన్నెల్లిని పోలీసులు అరెస్టు చేశారు.

మాచర్ల నియోజకవర్గంలో పోలింగ్ రోజు పిన్నెల్లి సోదరులు అనేక అరాచకాలకు, దాడులకు పాల్పడ్డారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డే స్వయంగా ఈవీఎం ధ్వంసం చేసిన వీడియో సిట్ విచారణలో వెలుగుచూడటం దేశ వ్యాప్తంగా చర్చానీయాంశమైంది.

పోలింగ్ అనంతరం కూడా నియోజకవర్గంలో పిన్నెల్లి, ఆయన అనుచరులు టీడీపీ శ్రేణులపై దాడులకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదుతో తీవ్రంగా స్పందించిన ఎన్నికల కమిషన్ పిన్నెల్లి అరెస్టుకు ఆదేశించింది. దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ వేసి ముందస్తు బెయిల్ పొందారు.

6వ తేదీ వరకూ పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ కోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పుపై పిన్నెల్లి బాధితుడు నంబూరు శేషగిరి రావు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు తీర్పుతో విబేధిస్తూ పిన్నెల్లి కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లవద్దని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని

# జాతీయ రహదారిగా ప్రకటించండి

(మొదటిపేజీ తరువాయి..)

భువనగిరి-చౌటుప్పల్ (158.645 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారని, దాని భూ సేకరణకు అయ్యే వ్యయంలో సగ భాగాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు.

ఈ భాగంలో తమ వంతు పనులు వేగవంతం చేశామని తెలిపారు. చౌటుప్పల్ నుంచి అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్‌ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు



మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు-మహబూబాబాద్-ఇల్లెందు-కొత్తగూడెం వరకు రహదారిని (ఎన్‌హెచ్-930పీ) జాతీయ రహదారిగా ప్రకటించారని, ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. హైదరాబాద్ వాసులు భద్రాచలం వెళ్లేందుకు 40 కి.మీ. దూరం తగ్గించే ఈ రహదారిని జైశ్రీరామ్ రోడ్‌గా వరంగల్ సభలో నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు (165 కి.మీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఉన్నారు.

### రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య రహదారి పనులు చేపట్టాలి..

హైదరాబాద్-విజయవాడ (ఎన్‌హెచ్ 65) జాతీయ రహదారిని 2024, ఏప్రిల్‌లోగా ఆరు వరుసలుగా విస్తరించాలి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన ఈ రహదారిలో రోజుకు 60 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వాహనాల రద్దీతో ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ రాష్ట్ర విభజనతో వాహన రద్దీ తగ్గిందని, తమకు సరైన ఆదాయం రావడం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ ఆరు వరుసల పనులు చేపట్టడం లేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి త్వరగా ఆరు వరుసలుగా రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

### ఐకానిక్ బ్రిడ్జి.. ఎలివేటెడ్ కారిడార్

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్-సోమశిల-కరివెన-నంద్యాల (ఎన్‌హెచ్-167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. మిగిలిన 32 కి.మీ.పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-నంద్యాల రహదారి (ఎన్‌హెచ్ -167కే) హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో ఉన్న రహదారిలో (ఎన్‌హెచ్ 765కే) 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుందని, ఎన్‌హెచ్ 167కే జాతీయ రహదారి పనులు చేపట్టినందున, హైదరాబాద్-కల్వకుర్తి వరకు ఉన్న (ఎన్‌హెచ్ 765కే) రహదారిని రెండు వరుసల నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

కల్వకుర్తి-కరివెన వరకు జాతీయ రహదారి పూర్తయ్యే లోపు హైదరాబాద్-కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) మార్గంలో 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉందని, అటవీ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్గంలో నిత్యం ఏడువేలకుపైగా వాహన రాకపోకలు సాగిస్తాయని, ఈ నేపథ్యంలో ఆమ్రాబాద్ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

### మంథనికి జాతీయ రహదారి ప్రకటించండి..

మంథని నుంచి సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు, మాజీ సభాపతి శ్రీపాదరావు గతంలో ప్రాతినిధ్యం వహించారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకు జాతీయ రహదారుల చిత్రంలో మంథనికి చోటు దక్కలేదని, జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని, తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

ఈ రహదారి పూర్తయితే ఎన్‌హెచ్-565, ఎన్‌హెచ్-353సీ అనుసంధానమవుతాయని, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు అనువుగా ఉంటుందని, దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు.

### ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఇతర అంశాలు...

తెలంగాణను కర్ణాటక, మహారాష్ట్రను అనుసంధానించే హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారిగా (ఎన్‌హెచ్-163) ప్రకటించడంతో భూ సేకరణ పూర్తి చేశాం. టెండర్లు పిలవడం పూర్తయిన ఎన్జీటీలో కేసు వలన పనులు ప్రారంభం కాలేదు. ఆ మార్గంలో ఉన్న మర్రి చెట్లను కేంద్ర పర్యావరణ శాఖ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌లోకేషన్ చేసేందుకు ఎన్‌హెచ్ ఏఐ అంగీకరించింది. ఈ దశలో ఎలైన్‌మెంట్ మార్చడం సాధ్యం కాదు. సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేసి ఈ మార్గం పనులు వెంటనే ప్రారంభించాలి.

సేతు బంధన్ స్కీం కింద 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలి.

జగిత్యాల-కాటారం (130 కి.మీ.), దిండి-నల్గొండ (100 కి.మీ.), భువనగిరి-చిట్యాల (44 కి.మీ), చౌటుప్పల్-సంగారెడ్డి (182 కి.మీ), మరికల్-రామసముద్రం (63 కి.మీ.), వనపర్తి-మంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడ-బీదర్ (134 కి.మీ.), కరీంనగర్-పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్-రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లి-దుద్దెడ (75 కి.మీ.), సారపాక-ఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడ-రాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేట-కొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్ల-కోరట్ల (65 కి.మీ.), భూత్పూర్-సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్-రాయపట్నం (60 కి.మీ.) మొత్తం 1617 కి.మీ.జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేయాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024

# అధ్వాన స్థితిలో 9వేల 80 కి.మీల రోడ్లు

- వాటిలో 8వేల 161 కి.మీల రోడ్లకు తక్షణ మరమ్మత్తులు అవసరం
- దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు
- రూ.2153 కోట్లతో 5731 రాష్ట్ర,జిల్లా ప్రధాన రోడ్లకు ప్రత్యేక మరమ్మత్తులకు చర్యలు
- సిఆర్ఐఫ్ కింద రూ.1959 కోట్లతో 1605 కి.మీల పొడవున 115 పనుల పురోగతి
- 2014-19 సం.లో ఆర్అండ్బికి 14,970 కోట్లు కేటాయిస్తే 12,064 కోట్లు ఖర్చు చేశాం
- గత ప్రభుత్వం 2019-24లో 19,428 కోట్లు కేటాయించి 9,015 కోట్లే ఖర్చు చేశారు.
- రాష్ట్ర రోడ్లు భవనాలు, ఐ అండ్ ఐ శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**అమరావతి,26 జూన్,మహానాడు:**
రాష్ట్రంలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి గుంతలు లేని రోడ్లుగా చేయడమే తక్షణ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవ నాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బిసి జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు .ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల వేద ఆశ్వీర్వచనాల మధ్య పూజా కార్యక్రమం అనంతరం ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 2014-19లో ఆర్ అండ్ బి శాఖకు బడ్జెట్లో రూ.14 వేల 970 కోట్ల రూపాయలు కేటాయిస్తే రూ.12 వేల 64 కోట్లు అనగా 80 శాతం ఖర్చు చేసి రోడ్లను బాగు చేయడం జరిగిందన్నారు.అదే గత ప్రభుత్వ హయాం 2019-24లో ఆర్ అండ్ బికి రూ.19వేల 428 కోట్లు బడ్జెట్ ల్లో నిధులు కేటాయించి కేవలం రూ.9 వేల 15 కోట్లు అనగా 46శాతం మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.

అంతేగాక గత ప్రభుత్వంలో జరిగిన రూ.2 వేల 261 కోట్లకు బిల్లులు చెల్లించలేదని దానివల్ల పనులు చేసినా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుతం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మంత్రి జనార్ధన రెడ్డి పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 8164 కి.మీల జాతీయ రహదార్లు, 12,653 కి.మీల రాష్ట్ర రహదార్లు, 27,062 కి.మీల ముఖ్య జిల్లా రహదార్లు,5663 గ్రామీణ రహదార్లు కలిపి మొత్తం 53వేల 542 కి.మీల రహదార్లు ఉండగా వాటిలో 45,378 కి.మీలు రాష్ట్ర పరిధిలోనే ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ఐదేళ్ళలో తగినన్నినిధులు మంజూరు చేయని కారణంగా రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడం గుంతలు పూడ్చడం జరగలేదని అన్నారు.

రహదారుల ప్రాధాన్యాన్ని బట్టి ప్రతి 5 సంవత్సరములకు ఒక్కసారి రోడ్లకు ఒక లేయరు తారుతో ప్రత్యేక మరమత్తుల క్రింద చేయడం జరగాల్సి ఉందని గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయని కారణంగా సుమారుగా 22,007 కిలోమీటర్లు రోడ్లకు ప్రత్యేక మరమత్తులు చేయవలసి ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం దాదాపు 9080 కిలోమీటర్ల రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని తక్షణం 8161 కిలోమీటర్లు ప్రధాన జిల్లా రహదార్లు,3340 కిలోమీటర్ల రాష్ట్ర రహదార్లు ప్రత్యేక మరమత్తులకై ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తులు చేపట్టి రోడ్లలో గుంతలు లేకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. జిల్లా అధికారులు నుండి గుంతలను పూడ్చుటకు మరియు అత్యవసర మరమత్తు లకు రూ. 284 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయని మంజూరుకు పరిశీలన చేస్తున్నట్టు



మంత్రి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో రూ.6400 కోట్లతో 2 ప్రాజెక్టులు మంజూరు కాగా దానిలో 70% న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణము మరియు 30%



రాష్ట్ర ప్రభుత్వ వాటా.రూ.3014 కోట్లతో మొదటి ఫేజ్ క్రింద 13 ప్యాకేజీల్లో పనులు జరుగుతుండగా ఇప్పటి వరకూ రూ.510 కోట్ల పనులు జరిగాయని మంత్రి జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.గత ప్రభుత్వం న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇచ్చిన అడ్వాన్స్ రుణమును సకాలంలో కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడంతో పనులు మందకొడిగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

అదే విధంగా సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సి ఆర్ ఐ ఎఫ్) స్కీం క్రింద 1959 కోట్ల రూపాయల వ్యయంతో 1605కి.మీ.ల పొడవుతో 115 పనులు జరుగుతుండగా ఇప్పటికే రూ 428 కోట్ల తో 350 కి.మీ.ల.పొడవున 39 పనులు పూర్తి కాగా 1255 కి.మీ. పొడవున రూ 1531 కోట్లతో 76 పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

2023-24లో CRIF పనుల చెల్లింపునకుగాను కేంద్ర ప్రభుత్వం రూ 483 కోట్లు విడుదల చేస్తే వాటిలో కేవలం రూ 253 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం CRIF పనులకు చెల్లించి సుమారు రూ.230 కోట్లు గుత్తేదార్లకు చెల్లించకుండా ప్రక్కదారి పట్టించడం జరిగిందని మంత్రి జనార్ధన్ రెడ్డి వివరించారు.

సేతు బంధన్ పథకం కింద పది ఆర్వోబిల నిర్మాణానికి 592 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగినది. ఇందులో 5 అర్వోబిల నిర్మాణానికి 351 కోట్ల రూపాయలతో టెండర్ ప్రక్రియ పూర్తి చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

ఇతర శాఖలకు సంబందించిన 38 పనులు,24 న్యాయ శాఖ భవనాలు రూ. 1079.44 కోట్లతో మంజూరు కాగా వాటిలో 1 ఆఫీసు భవనము,13 డిపోసిట్ పనులు,11 న్యాయ శాఖ భవనములు పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లు నూతన భవన నిర్మాణము మరియు మరమత్తులకు సంబందించి 1203 పనులు రూ.875.36 కోట్లుకు మంజూరు కాగా 1051 పనులు పూర్తయ్యాయని మిగతా పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.యువ రాజ్,ఆర్ అండ్ బి ఇఎన్సిలు కె.నయీముల్లా, వేణుగోపాల్ రెడ్డి,సిఇలు శ్రీనివాసులు రెడ్డి, రామచంద్ర,వెంకటేశ్వరరావు,సుకన్య, బుచ్చి రాజు, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ సెల్

- ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవిన్యూ సేవలు
- రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్

**అమరావతి, జూన్ 26,మహానాడు:**
ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయడంలో రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశించారు.



ప్రతి వ్యక్తికి జననం నుండి మరణం వరకూ పలు రకాల సేవలు అందజేయడంలో కీలక పాత్ర పోషించే రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు, నేర్పుతో ప్రజలకు సేవచేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ ఉద్యోగులు అంతా గుర్తించాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై పలు ప్రాధాన్యతా అంశాల అమలుతీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు ఎక్కువగా సమస్యలను, ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుంటుందన్నారు. అసలు ఎటు వంటి అంశాలు, సందర్భాల్లో ప్రజలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందనే విషయాన్ని రెవిన్యూ అధికారులు ముందుగానే గుర్తించి, వాటి శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు




తీసుకోవాలన ఆదేశించారు.

రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్సు సెల్ ను కూడా ఏర్పాటు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా రెవిన్యూ శాఖలోని మంచి అనుభవం గల అధికారులు తగు సూచనలు, సలహాలు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అమలు చేయబడుచున్న డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరనైజేషన్ ప్రోగ్రాం, రీ సర్వే, రీసర్వే గ్రామాల్లోని ఫైనల్ రికార్డుల స్థితిగతులు, న్యూ సిటిజన్ సర్వీసెస్ అమలు, రెవిన్యూ అధికారులకు అందజేసే సర్వే శిక్షణ, కుల ధృవీకరణ పత్రాల సత్వర జారీకై అనుసరిస్తున్న విధి విధానాలు మరియు ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పలు ముఖ్యమైన ఫైల్స్ స్థితి గతులు తదితర అంశాలపై సీసీఎల్ఏ జి సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, సీసీఎల్ఏ జి సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ తదితరులతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



# కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు?

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో మిగిల్చింది రూ.7 కోట్లు మాత్రమే
- అయిదు నెలల జీతాలకు మాత్రమే సరిపోతాయి
- 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విస్మయం

**మంగళగిరి,మహానాడు:**
2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ విస్తుపోయారు. బుధవారం మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్ర మాలు, కార్పొరేషన్‌కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వ హణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు అంశంపై చర్చించారు.



2020-21లో రూ.728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ.508 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదు అయింది. దీనిపై వివరణ ఇవ్వాలని, నిధులు ఎటు వెళ్ళాయి, ఏం చేశారో సవివరంగా పేర్కొనాలని ఉప ముఖ్యమంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు అందించింది. రూ.46 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ.239 కోట్లు నిధులు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ మిగిలినవి రూ.7.04 కోట్లు మాత్రమే.

## స్వచ్ఛాంధ్ర నిధులనూ వదల్లేదు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమయితేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని ఉపముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకువచ్చారని అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర ఏర్పాటైందని తెలిపారు.

కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించ కుండా- ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ అని పవన్ కళ్యాణ్ తెలిపారు. అందుకు 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం ఆయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మిగల్చడమే ఉదాహరణ అన్నారు. దీన్నిబట్టే వైసీపీ పాల కులు నిధుల మళ్లింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోం దన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారని పవన్ కళ్యాణ్ చెప్పారు.

2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులను ప్రశ్నించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లో నిధుల మళ్లింపుపై మరింత లోతుగా సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

నిధులు ఎటు మళ్లించారో, ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో కూడా తెలియచేయాలని, గత అయిదేళ్లలో ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలను సమగ్రంగా చర్చిద్దామని అధికారులకు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్.డి., ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# బండెక్కిన సవితమ్మ

- పెనుగొండ మున్సిపాలిటీ నీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా
- సచివాలయ సిబ్బందిచే జూలై 1వ తేదీ నుంచి ఇంటి వద్దకే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ
- రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ

**పెనుగొండ, జూన్ 26,మహానాడు:**
పెనుగొండ మున్సిపాలిటీ నీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అనిరాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ పేర్కొన్నారు. బుధవారం పెనుగొండ మున్సిపాలిటీ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 45లక్షల రూపాయలు కొనుగోలు చేసినకొత్త compact Vehicalకి వాహన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రివర్యులు స్వయంగా వాహనం నడిపారు.

అనంతరం పత్రిక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. పెనుగొండ నగర పంచాయతీని పట్టణ ప్రజల సహకారంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. పెనుగొండ పట్టణంలో భవిష్యత్తులో చేపట్టబోతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు.

పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలిపారు. పెనుగొండ చెత్త నిర్మూలన కొరకు ఇప్పటి వరకు 80 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ఈరోజు నా చేతుల 50 లక్షల రూపాయలతో కొనగోలు చేసి compact Vehical నా చేతుల మీదుగా పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం. మంత్రిగా నా చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించడం మంచి శుభ పరిణామం అన్నారు.

సుమారు 1100 కేజీలు సామర్థ్యం కలిగిన తడి చెత్త పొడి చెత్త నిల్వ చేయడానికి యంత్రాలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. క్లోజ్డ్ వాహనాల ద్వారా చెత్త రవాణా చేస్తున్నారు. ఈ మున్సిపాలిటీ నందు పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, తాగునీరు అంశాలకు తగిన ప్రాధాన్యంతో కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పెనుగొండ పట్టణ ప్రజలు నాకు అండగా నిలిచారని. ఒకవైపు మంత్రిగా, ఒకవైపు నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపడతానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు మంత్రి పదవి ఇచ్చి ఆయన ఇచ్చిన ఈ శాఖను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జూలై ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీ వరకు ఇంటి వద్దకే గ్రామ వార్డు సచివాల సిబ్బంది ఆధ్వర్యంలో, సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతూ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఫరూక్, కమిషనర్ వంశీకృష్ణ భార్గవ, ఇతర పార్టీ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024


## జగన్.. నీది అజ్ఞానమా? దురంహకారమా?

- ప్రతిపక్ష హెూదా ఎందుకిస్తారు?
- ఆ హెూదా లేనిదే ప్రజా సమస్యలు చర్చించరా?!
- మాజీ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య



మంగళగిరి:

జగన్మోహన్ రెడ్డి తన అజ్ఞానాన్ని బయటపెట్టుకొంటూ నవ్వులపాటు కావడం అలవాటైపోయింది. 11 సీట్లు మాత్రమే పొందిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రధాన ప్రతిపక్షహెూదా కావాలట. ఆ హోదా ఉంటేనే ప్రజాసమస్యల్ని సమర్థవంతంగా సభలో విన్పించగలరట! అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడి కి రాసిన లేఖలో జగన్ ఓ వింత వాదన, అసంబద్ధమైన వాదన చేశారు.

అందులో మొదటిది – తనను ముఖ్యమంత్రి తర్వాత ప్రమాణ స్వీకారం చేయించకుండా.. మంత్రుల తర్వాత ప్రమాణం చేయించడం అప్రజాస్వామికం అట!

అసలు – జగన్ తనను తన పార్టీ శాసనసభ్యులు 10 మంది కలిసి నాయకుడిగా ఎన్నుకొన్నట్లు ప్రోటెమ్ స్పీకర్ కు లేఖ ఇవ్వాలి కదా? ఆ లేఖ ఇవ్వనప్పుడు మిమ్మల్ని వైఎస్సార్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడని ప్రోటెమ్ స్పీకర్ ఎలా గుర్తిస్తారు?

మీరు అధికారికంగా లేఖ ఇవ్వనప్పటికీ.. గతంలో మీరు సీఎం పదవి నిర్వహించారు కనుక మిమ్మల్ని మంత్రుల తర్వాత పిలిచారు. నిజానికి, ఈ ప్రభుత్వం మీకు ఇచ్చిన గౌరవం.

ఇక, రెండోది – ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తింపు ఇవ్వడానికి 10% సీట్లు ఉండాలనే నిబంధన లేదు అని పేర్కొన్నారు. కానీ, 10% సీట్లు రాకున్నా.. ప్రధాన ప్రతిపక్షమోరీదా ఇవ్వాలనే రూల్గానీ, నిబంధన గానీ ఉన్నదా? ఉంటే దానిని ఎందుకు మీరు మీ లేఖలో ఉదహరించలేదు?

3వది – స్పీకర్ మిమ్మల్ని దుర్భాషలాడారన్నారు. స్పీకర్ కాక ముందు ఆయన చేసిన రాజకీయ వ్యాఖ్యల్ని.. ఆయన స్పీకర్ అయిన తర్వాత చేసినట్లుగా మాట్లాడ్డం వాస్తవాల్ని వక్రీకరించినట్లే!

జగన్ అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంటరీ సంప్రదాయాలు, ప్రజాస్వామ్య నియమాలు పాటించి ఓ బెంచ్ మార్క్ ఏర్పాటు చేసి ఉంటే.. ఇపుడు వాటినే అనుసరించేవాళ్లం. ఆయన ఎన్నడూ ప్రజాస్వామ్య సూత్రాలను పాటించలేదు. రూల్స్ ఆఫ్ లా అన్నది ఆయన డిక్షనరీలోనే లేదు.

జగన్‌కి నిజంగా ప్రజల సమస్యలను సభలో సమర్థవంతంగా లేవనెత్తాలంటే.. ఎక్కడ, ఏవిధంగా కూర్చున్నాం.. అన్నది ముఖ్యం కాదు. గతంలో కమ్యూనిస్టులు, ఇండిపెండెంట్లు ఎటువంటి హెరీదా లేకున్నా.. సమర్థవంతంగా తమ బాధ్యతల్ని నిర్వహించి.. ఉత్తమ పార్లమెంటేరియన్లుగా గుర్తింపు పొందారు.

బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పగలరా?

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమితో తలపడి ఓడిపోయిన జగన్ గారు.. తమ సభ్యులను లోక్ సభ స్పీకర్ ఎన్నికలో ఎన్డీఏ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయాలనే నిర్ణయం తీసుకొన్నారు. కారణం చెప్పగలరా?

మీరు బీజేపీ, కాంగ్రెస్ కి వ్యతిరేకం అయినపుడు తటస్థంగా ఎందుకు ఉండటం లేదు. ప్రజలకు వివరణ ఇవ్వాలి. పార్టీని ప్రైవేటు లిమిటెడ్‌గా నడపడం వల్లనే ఓటమి ఎదురయిందని గుర్తించకుండా.. ఇంకా ఆ పద్ధతిలోనే ముందుకు వెళుతున్నారు. దీనిని అజ్ఞానం అనాలా? దురంహకారం అనాలా? చెప్పండి జగన్ రెడ్డి?

## జర్నలిస్ట్ సాయిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫారూఖ్ షుబ్లి



విజయవాడ,

ఒక మతంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తను జర్నలిస్ట్ సాయి తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రచారం చేసినందుకు ఆయనపై చర్య తీసుకోవాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫారూఖ్ షుబ్లి ఆమేరకు ఆయన సాయిపై ఫిర్యాదు చేశారు.

సాయి తీరు సంఘవిద్రోహక చర్య క్రిందకి వస్తుందని, ఇలాంటి తప్పుడు వార్తలు మతసామరస్యానికి భంగంకలిగిస్తాయని సంఘవిద్రోహక శక్తులకు ఊతమిస్తాయని, సోదర భావంతో మెలుగుతున్నవారి మధ్యలో పొరపచ్చలు వస్తాయని ఇలాంటి వాటిని వెంటనే నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. దీనిపై కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.హెచ్.డి రామకృష్ణ తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో మహిళా చట్టాలపై అవగాహన

- అవగాహనకు ప్రత్యేక కార్యక్రమాలు
- ప్రాజెక్ట్ రూపకల్పనకు 'మహిళా కమిషన్' కసరత్తు

అమరావతి:

గిరిజన ప్రాంతాలలో మహిళల చట్టాలపై అవగాహనకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని మహిళా కమిషన్ తీర్మానించింది. బుధవారం మంగళగిరిలోని ఏపీ మహిళా కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి అధ్యక్షతన త్రైమాసిక సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి కమిషన్ సభ్యులు కుమారి గడ్డం ఉమా, బూసి వినీత, కమిషన్ కార్యదర్శి వసంత బాల హాజరయ్యారు. ఇటీవల జాతీయ మహిళా కమిషన్ అంతర్జాతీయ సదస్సులో గిరిజన ప్రాంత మహిళల ఆరోగ్యం పై నివేదించిన అంశాలమేరకు ప్రాజెక్ట్ ను చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి సభ్యులకు వివరించారు. గిరిజన ప్రాంతాల సందర్శన, అక్కడ నిర్వహించా ల్సిన సదస్సులపై చర్చించారు.

బసివిని, జోగిని, మాతంగి వంటి అనాగరిక ఆచారాలపై కమిషన్ సభ్యులు ప్రత్యేక దృష్టిపెట్టి వాటిని నిరోధించాలన్నారు. గత మూడు నెలల్లో కమిషన్ దృష్టికి వచ్చిన ఫిర్యాదులు, ఆయా కేసుల స్థితిపై సమీక్షించారు. సభ్యులకు కేటాయించిన ప్రాంతాల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారం పై కమిషన్ శరవేగంగా స్పందించాలన్నారు. కేసుల విచారణకు సంబంధించిన సమాచారాన్ని సభ్యులకు ఎప్పటికప్పుడు అందజేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు.

కార్యదర్శి వసంత బాల మాట్లాడుతూ.. హర్యానాలో



జరిగిన జాతీయ మహిళా కమిషన్ సదస్సులో ప్రస్తావించిన ఉమెన్ సేఫ్టీ ఆడిట్‌ను వివరించారు. కమిషన్ సభ్యులు ప్రతి నెలా వారికి కేటాయించిన ప్రాంతాలలో చేపట్టే కార్యక్రమాల వివరాలను కమిషన్ కార్యాలయానికి పంపాల్సిందిగా కోరారు. సమావేశంలో కమిషన్ సెక్షన్ ఆఫీసర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నా ఎదుగుదలకు కారణం మీరే..

- కార్యకర్తల సమావేశంలో పల్లా

గాజువాక:

నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయికి చేరుకున్న తన రాజకీయ ప్రయాణంలో తన ఉన్నతికి కారణం కార్యకర్తలే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం గాజువాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా తనపై విశ్వాసంతో తన వెన్నంటి ఉండి ఇంతటి ఘన విజయాన్ని సాధించటంలో వెన్నుదన్నుగా నిలిచిన ప్రతీ కార్యకర్తకు రుణపడి ఉంటానని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్ని నియోజకవర్గాలను చూడాల్సిన బాధ్యత తనపై ఉన్నందున నాయకులు, కార్యకర్తలు తమ వద్దకు వివిధ పనులపై వచ్చేవారికి పార్టీలకతీతంగా తన మన బేధాలు చూడకుండా పనులను చేయటం ద్వారా వారి మన్ననలను కూడా పొందాలని సూచించారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి డోలాకు వర్ల అభినందన

- దళితుల క్షేమం మరువద్దు: వర్ల
- బాబు నమ్మకం నిలబెడతా: మంత్రి డోలా

అమరావతి:

కొండపి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం చంద్రబాబు దళితులకు పెద్ద పీట వేశారని.. దళితులకు వెన్నుదన్నుగా నిలిచిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అందుకే దళిత బిడ్డల పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడే సాంఘిక సంక్షేమ శాఖను దళిత ఎమ్మెల్యే బాలవీరాంజేయ స్వామికి ఇవ్వడం గర్వకారణంగా ఉందని వర్ల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ఇచ్చిన గురుతర బాధ్యతను గౌరవ ప్రదంగా భావించి దళిత బిడ్డల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని మంత్రికి సూచించారు. దళితులకు విద్యతో పాటు సమాజంలో గౌరవప్రదమైన జీవన మనుగడకు కృషి చేయాలని కోరారు.

దళిత మంత్రిగా రాష్ట్ర సంక్షేమంతో పాటు దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా కృషి చేసి సమాజంలో ఎనలేని గౌరవాన్ని కైవసం చేసుకోవాలన్నారు.. మంత్రిగా డోలా రాజకీయ జీవితం పదిమందికి ఆదర్శంగా ఉండేలా పనిచేయాలన్నారు.



ఈ సందర్భంగా మంత్రి గౌరవప్రదంగా వర్లరామయ్యను ఆలింగనం చేసుకుని... చంద్రబాబు తనకు ఇచ్చిన మంత్రి పదవి యావత్ దళిత సమాజానికి ఇచ్చిన గౌరవమని.. ఆ గౌరవానికి కించిత్తు మాట రాకుండా, దళిత బిడ్డల సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం అహర్నిశలు కృషిచేస్తానని, టీడీపీకి తనపై నమ్మకం ఉంచి మంత్రిపదవి ఇచ్చిన చంద్రబాబుకు మంచిపేరు తెచ్చేలా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## అధికారం ఉంటేనే జగన్ రెడ్డి అసెంబ్లీలోకి వస్తారా?

- జగన్ రెడ్డి స్పీకర్‌కు లెటర్ రాయడం సిగ్గుచేటు
- ప్రతిపక్ష హెూదాపై కనీస అవగాహన లేకుండా జగన్ రెడ్డి ప్రతిపక్ష హెూదాను కోరడం హేయమైన చర్య
- మొత్తం సభ్యుల్లో 1/10 వంతు ఉంటేనే ప్రతి పక్ష హెూదా వస్తుందన్న విషయం కూడా జగన్‌కు తెలియకపోవడం బాధాకరం
- ఇన్ని రోజులు రాజారెడ్డి రాజ్యాంగం నడిపిన జగన్ రెడ్డికి భారత రాజ్యాంగం మార్చి కొత్త రాజ్యంగం రాస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం సిగ్గుచేటు
- ఆరు మంది టీడీపీ శాసన సభ్యులను పీకేస్తే టీడీపీ ప్రతిపక్ష హెూదాను కోల్పోతుందని మీరన్న మాటలు మరిచిపోయారా ?
- ప్రజలు మీకు ఓట్లు వేసింది ఎందుకు ? మీ నియోజకవర్గ ప్రజల సమస్యలు మీకు పట్టవా?
- ఇకనైనా జగన్ అధికార భ్రాంతి నుండి బయటకు రావాలి
- జగన్ పాలనలో నష్టపోని వ్యక్తి అంటూ లేడు అందుకే సొంత నియోజకవర్గంలో కూడా జగన్ రెడ్డిపై రాళ్లు విసిరారు
- ఎన్నికల్లో జగన్ రెడ్డికి 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారు
- కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి

మంగళగిరి:,మహానాడు:

జగన్ రెడ్డి జనాలకు ముఖం చూపించుకోలేక కుయుక్తులకు తెరలేపాడని.. ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ స్పీకర్ కు లేఖ రాస్తున్నాడని... అసలు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, ఒకసారి ఎంపీ, ఒకసారి సీఎంగా పనిచేసిన జగన్ రెడ్డికి అసెంబ్లీ రూల్స్ పై కనీస అవగాహన లేదని కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి ధ్వజమెత్తారు.

సిగ్గులేకుండా ప్రతిపక్ష హెూదాను అడుగుతున్నారంటూ మండిపడ్డారు. అధికారం ఉంటేనే అసెంబ్లీలోకి అడుగుపెడతారా? సీఎం అయితేనే గాని జగన్ రెడ్డి అసెంబ్లీలోకి రారా? అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ సమస్యలపై గళమెత్తకుంటే నిన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఏమని సమాధానం చెబుతావ్ జగన్ రెడ్డి ? అని మాధవిరెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు.

మాధవి రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్రతిపక్ష హెూదా కోసం స్పీకర్ కు లేఖ రాయడం చూస్తే



ఆయనకు రాజ్యాంగం పై ఎటువంటి అవగాహన లేదని స్పష్టం అవుతోంది. మొత్తం సభ్యుల్లో 10% ప్రతిపక్షానికి ఉండాల్సిన అవసరంలేదని లేఖరాయడమే దీనికి ఉదాహరణ. రూల్ నెంబర్.56 క్లాజ్ నెంబర్ %౩% లో క్లియర్ గా రాశారు. మొత్తం సభ్యుల్లో 1/10 వంతు ఉంటేనే ప్రతిపక్ష హెూదా వస్తుందని.

ప్రజలకు మొహం చూపించే ధైర్యం లేకే జగన్ రెడ్డి రకరకాల కుయుక్తులు పన్నుతున్నారు. ప్రతిపక్ష హెూదాకు 10% సభ్యులు ఉండాల్సిన అవసరం లేదనడం జగన్ రెడ్డి దిగజారుడు తనంకు నిదర్శనం. జగన్ రెడ్డి ప్రజల కోసం పనిచేయకుండా, అధికారం ఉంటేనే పని చేస్తా ననడం దారుణం.

1994 లో 26 సీట్లు గెలవడంతో జనార్ధన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు. ప్రమాణ స్వీకారంలో ఆయన్ను అల్ఫబిటికల్ ఆర్డర్ లోనే పిలిచారు. కానీ నేడు టీడీపీ మాజీ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డిని గౌరవించి మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జగన్ చేత ప్రమాణం చేయించారు. ఆ ఇంగితం కూడా జగన్ రెడ్డి చూపించడంలేదు.

2014 నుండి 19 వరకు పార్లమెంట్ లో కాంగ్రెస్ కు తగినన్ని సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు, ఇది భారత రాజ్యాంగం ప్రకారం ఉన్న రూల్. ఇన్ని రోజులు రాజారెడ్డి రాజ్యాంగం నడిపిన జగన్ రెడ్డికోసం భారత రాజ్యాంగం మార్చి కొత్త రాజ్యంగం రాస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం సిగ్గుచేటు.

స్పీకర్ ఎన్నిక రోజు కూడా వైసీపీ నేతలు ఒక్కరు కూడా అసెంబ్లీకి రాలేదు. దాచుకోవడం, దోచుకోవడానికి తప్ప ప్రజా సేవకోసం వచ్చిన పార్టీ వైసీపీ కాదని ప్రజలు గమనించారు. లేఖ రాసి సింపతి కొట్టేసి జనాల్లోకి వెళ్లడానికి జగన్ నాటకాలు ఆడుతున్నారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను ఏనాడు జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు.

ఆరు మంది శాసన సభ్యులను పీకేస్తే టీడీపీ ప్రతిపక్ష హెూదాను కోల్పోతుందని పేర్ని నానితో అనిపించిన మాటలు రికార్డులో ఉంది అది మరచిపోయారా? ఆరోజు టీడీపీలోని ఎమ్మెల్యేలను లాక్కుని మా పార్టీకి ప్రతిపక్షం లేకుండా చేయాలని చూసిన మీరు, ఈరోజు ప్రతిపక్ష హెూదా కోసం పాకులాడుతూ.. ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతున్నారు? నాడు ప్రతిపక్షంలో ఉన్న మేము ప్రజల సమస్యలపై డాం.

నేడు సాకులతో జగన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా కుయుక్తులు పన్నడం ప్రజలు గమనిస్తున్నారు. అధికారం ఉంటేనే జగన్ రెడ్డి అసెంబ్లీలోకి వస్తారా? ప్రజలు మీకు ఓట్లు వేసింది ఎందుకు ? మీ నియోజకవర్గ ప్రజల సమస్యలు మీకు పట్టవా? 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా మారరా? ఇకనైనా జగన్ అధికార భ్రాంతి నుండి బయటకు వచ్చి ప్రజల సమస్యలను పట్టించుకోవాలి. జగన్ పాలనలో నష్టపోని వ్యక్తి ఎవరూ లేరు అందుకే జగన్ రెడ్డిపై దాడులు చేస్తున్నారు. అందుకే కట్టుకున్న ప్యాలెస్ లకు కంచె పెట్టుకుంటున్నాడు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి..



**గుంటూరు, మహానాడు:**
గుంటూరు నగర పాలక సంస్థకు SE (సూపరింటెండెంట్ ఇంజనీర్)గా బదిలీపై వచ్చిన M.శ్యాంసుందర్, నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడుని నగర పాలక సంస్థలోని మేయర్ ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలసి అభినందించారు. మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ముఖ్యంగా త్రాగునీరు,విద్యుత్,రహదారులు మరియు డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌళిక సదుపాయాలను నగరంతో పాటు విలీన గ్రామాలు మరియునగర శివారు ప్రాంతాలలో మెరుగు పరచుటకు కృషి చేయాలన్నారు.



## కౌశిక్ హరిని అభినందించిన కేసీఆర్

**హైదరాబాద్, మహానాడు:**
రామగుండం కేశోరాం సిమెంట్స్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్యానల్ విజయం సాధించిన నేపథ్యంలో అధ్యక్షులుగా ఎన్నికైన కౌశిక హరి మంగళవారం కుటుంబ సమేతంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఎర్రవెల్లి లోని ఫాంహౌస్‌లో కలిశారు. ఈ సందర్భంగా కౌశిక హరిని కేసీఆర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కార్పొరేటర్ కౌశిక లత, కౌశిక్ భరత్ పాల్గొన్నారు.

## దర్శి ప్రాంతా అభివృద్ధికి
# కలిసికట్టుగా పనిచేద్దాం..

- మంత్రి వీరాంజనేయ స్వామి బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్



**విజయవాడ, మహానాడు:**
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయ స్వామి బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో మన దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఏపీ సచివాలయంలో బుధవారం మంత్రివర్యులు స్వామి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ పాల్గొని గౌరవ మంత్రివర్యులు సీనియర్ నాయకులు స్వామిని అభినందించారు. మన ప్రకాశం జిల్లాకు కీలకమైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా అనుభవజ్ఞులు సీనియర్ నాయకులైన బాల వీరాస్వామికి దక్కడం మన జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభిప్రాయపడ్డారు. పేద ప్రజల అభివృద్ధికి దర్శి ప్రాంతా అభివృద్ధికి మేలు చేకూరుతుందన్నారు. నన్ను ఒక సోదరిగా స్వామి, దర్శి ప్రాంతా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని హామీ ఇచ్చారన్నారు. మన జిల్లా అభివృద్ధికి దోహదపడే మంత్రి పదవులు మన స్వామికి మా బాబాయి రవికి అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి లలిత సాగర్ దర్శిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## వ్యభిచారం చేయిస్తున్న వైసీపీ నేతలు

స్పా ముసుగులో వైసీపీ నేతల వ్యభిచార వ్యాపారం
గత ఐదు సంవత్సరాలుగా డ్రగ్స్, స్పాల పేరుతో వ్యభిచారం
బెట్టింగులు, మద్యం మాఫియా... చేతిలో యువత బలి
అంతా వైసీపీ నేతల కను సన్నలలోనే
డీజీపీకి జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ ఫిర్యాదు
కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపికి వినతి పత్రం
సానుకూలంగా స్పందించిన డిజిపి






**తాడేపల్లి,మహానాడు:**
గంజాయి,డ్రగ్స్,క్రికెట్ బెట్టింగ్... వంటి వాటితో యువత దారి తప్పుతున్నారని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ డిజిపి ద్వారకా తిరుమలరావును ఆయన ఆఫీసులో కలిసి ఫిర్యాదు అందజేశారు.

ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్లకు తోడు స్పా ముసుగులో వ్యభిచారం, గుట్కాల విక్రయం, అక్రమ మద్యం కూడా యదేచ్ఛగా వైసిపి నాయకుల కనుసన్నల్లోనే సాగిందని అన్నారు. వీటన్నిటి మూలాలు విజయవాడలోనే ఉన్నాయి. విజయవాడను సెంట్రల్ హబ్‌గా చేసుకుని రాష్ట్ర మొత్తం సరఫరా అవుతున్నాయని పేర్కొన్నారు. వీటి వలన యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతుందని... దీనిపైన మీరు దృష్టి పెట్టి.. డ్రగ్స్, బెట్టింగ్ మాఫియా, మద్యం మాఫియా, అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపాలని డిజిపి గారికి అర్జీ ఇవ్వగా సానుకూలంగా స్పందించి.. అసాంఘిక శక్తుల పీచమణిచివేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ గంజి పవన్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా
# అధికారులు దృష్టి సారించాలి

- మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు

**విజయవాడ, మహానాడు:**
ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖా మాత్యులు వై.సత్యకుమార్ యాదవ్‌ని సచివాలయము నందు మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది...

ఈ సందర్భంలో మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్యం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సామాన్యులకు ఉచిత వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు కొరత లేకుండా అధికారులు దృష్టి సారించాలని అన్ని ప్రాంతాలలో ఆయుష్ వైద్యం వినియోగించుకుని వ్యాధులను ముందుగానే కట్టడి చేసే విధానాలను ప్రోత్సహించాలని సూచించడం జరుగుతోందని వారు తెలిపారు. వారికి ఉన్న దార్శనికతకు ఆరోగ్యశాఖలో గతంలో జరిగిన లోటుపాట్లను తొలగించి నూతన



ఒరవడితో రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రక్షాళన జరుగుతుందని ఆశిస్తున్నామని బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్, బీజేపీ సీనియర్ నాయకులు విజయభాస్కరరెడ్డి, జాతీయ నేచురోపతీ సభ్యురాలు బొల్లాప్రగడ శ్రీదేవి తెలిపారు.

# దర్శి రోడ్లను బాగు చేయండి...

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కోరిన గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు

**దర్శి, మహానాడు:**
రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డిని మన దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఏపీ సచివాలయంలో బుధవారం మంత్రివర్యులు జనార్దన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధిపై చర్చించారు. దర్శి నియోజక వర్గంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తీసుకొని ప్రాధాన్యత క్రమంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రోడ్లను పూర్తి చేసేందుకు సహకరించాలని మంత్రి జనార్దన్ రెడ్డిని మన నేత దర్శి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంత్రిని కోరడం జరిగింది. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించాలన్నట్లు తెలిపారు. దర్శి నియోజక వర్గంలోని అద్వానంగా ఉన్న రోడ్లపై త్వరలో ఎస్టిమేట్లు తయారుచేసి పంపించాలని కోరినట్లు వివరించారు. దర్శి అభివృద్ధిలో భాగమైన రోడ్ల అభివృద్ధి ముఖ్యమైన అంశంగా ఆనాడు మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల సందర్భంగా ప్రజలకు దర్శి అభివృద్ధికి ఇచ్చిన హామీలలో భాగంగా నేడు మంత్రిని కోరడం జరిగిందన్నారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల దర్శి ప్రజల తరపున మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, డాక్టర్ లక్ష్మీతో పాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, గిద్దలూరు శాసనసభ్యులు



ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు, సంతనూతలపాడు శాసన సభ్యులు విజయ్ కుమార్, చీరాల శాసనసభ్యులు వీవీ కొండయ్య, జిల్లా టిడిపి యువనాయకులు దామచర్ల సత్య, మాజీ శాసనసభ్యులు పోతుల రామరావు, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు ఇతర తెలుగు దేశం నేతలు పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో తాగునీటి చెరువులు నింపాలి..

- శాశ్వత త్రాగునీటి పథకం చేపడతాం-
- సింగర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు
- ఫిల్టర్ బెడ్లు, లీకేజీ మరమ్మత్తులు చేసి శుద్ధ త్రాగునీరు అందించాలి

**పల్నాడు, మహానాడు:**
పల్నాడు జిల్లాలోని త్రాగునీటి చెరువులను సాగర్ జనాలతో నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ పట్టణానికి త్రాగునీరు సరఫరా చేసే సింగర చెరువును బుధవారం ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నీటిమట్టం తగ్గుతుందని, చెరువులో ఉన్న నీరు నెల రోజులు వస్తాయని, సాగర్ కుడి కాలువ ద్వారా త్రాగునీరు విడుదల చేసి చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడటం జరిగిందన్నారు. కృష్ణ రివర్ బోర్డు తో మాట్లాడి త్వరలో చెరువులకు త్రాగునీరు సరఫరా చేయిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది



అన్నారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంగా లేకపోవడం, లీకేజీ ఉండటం వలన కలుషిత నీరు సరఫరా జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి, లీకేజీ మరమ్మత్తులు చేపట్టి శుద్ధమైన త్రాగునీటిని ప్రజలకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మరమ్మత్తులకు ఒక రోజు నీటి సరఫరా నిలిపి వేసి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ అధికారులు చెప్పడం జరిగిందని ప్రజలు గమనించవలసిందిగా కోరారు. టిడిపి హయాంలో పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 161 కోట్లు నిధులను కేంద్రం నుండి తీసుకొస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. 70 శాతం కేంద్రం నిధులు ఇస్తే 30% రాష్ట్ర వాటా చెల్లిస్తే శాశ్వతంగా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యేదని, నాడు ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కోట్లు త్రాగునీటి పథకం నిధులు నిలిచిపోయాయన్నారు. తిరిగి ప్రజలు మాకు అవకాశం ఇచ్చారని, మూడేళ్లలో వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే చెరువుకు వెనుక భాగంలో ఉన్న చెరువును శుభ్రం చేసి, చెరువు మట్టాన్ని పెంచి త్రాగునీటిని నింపేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, జనసేన నాయకులు నిశంకర్రావు శ్రీనివాసరావు, నాగశ్రీను రాయల్, మున్సిపల్ కమిషనర్, డిఈ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తా

- కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ

**గుంటూరు, 26 జూన్, మహానాడు:**
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు.

బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా ఎస్.నాగలక్ష్మీ అధికార బాధ్యతలు స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీకి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించారు. వేద పండింతులు, కుటుంబసభ్యులు ఆశీర్వాదాలు



అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మీడియా వారితో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా పనిచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గతంలో నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేసిన జిల్లాకు మరల కలెక్టర్‌గా రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. రాజధాని పరిధిలో జిల్లాలో పనిచేయటం చాలా గర్వంగా ఉందని, బాధ్యతగా పనిచేస్తామన్నారు.

బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీకి జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి పెది రోజా, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



గుంటూరు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగలక్ష్మి సెల్వరాజన్

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024

## నిధులు లేక వాలంతరి సంస్థలో
# నిలిచిపోయిన పరిశోధనలు

- పొదుపుగా నీటిని వాడి ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించాలి
- భూ సాంద్రత పెరగాలి
- అధ్యయనం కోసం ప్రతిష్ఠాత్మక "వాలంతరీ " సంస్థను సందర్శించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి
- పదేళ్లుగా నయా పైసా ఇవ్వక పోవడం వల్ల

హైదరాబాద్,మహానాడు:

నీటిని పొదుపుగా వాడటం ద్వారా ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించాలి. భూ సాంద్రత పెరగాలి. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ప్రతిష్ఠాత్మక నీరు, భూ యాజమాన్య శిక్షణ, పరిశోధన సంస్థ (వాలంతరి)ను బుధవారం సందర్శించారు. హిమాయత్ సాగర్ లో ఉన్న సంస్థ డైరెక్టర్ నరేందర్, ఇతర అధికారులతో చిన్నారెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

నీరు, భూ యాజమాన్య శిక్షణ, పరిశోధన సంస్థ (వాలంతరి) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నీటి, భూ యాజమాన్య పద్ధతులు, భూ సాంద్రత పెంచేందుకు సాగుతున్న అంశాలను చిన్నారెడ్డి క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు.

వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పొదుపుగా నీటిని వాడటం ద్వారా ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించడం కోసం అనుసరించా



ల్సిన విధానంపై చిన్నారెడ్డి వాలంతరి సంస్థ ఉన్నతాధికారులతో చర్చించారు.

నీరు, భూ యాజమాన్య అంశాల్లో శిక్షణ, పరిశోధన కోసం ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు మంజూరు చేయాల్సి ఉన్నా, గత పదేళ్లుగా నయా పైసా ఇవ్వక పోవడం వల్ల వాలంతరి సంస్థలో పరిశోధనలు నిలిచిపోయాయి అన్న విషయం చిన్నారెడ్డి దృష్టికి వచ్చింది. అన్ని అంశాలపై అధ్యయనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రిటైర్డ్ అధికారులు బొమ్మిరెడ్డి కృపాకర్ రెడ్డి, డాక్టర్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# దర్శి ప్రాంత అభివృద్ధికి భవిష్యత్తు డాక్టర్ లక్ష్మి

- డాక్టర్ లక్ష్మిని అభినందించిన మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడు, మహానాడు:

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజవరపు అచ్చం నాయుడుని మన దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఏపీ సచివాలయంలో బుధవారం అచ్చెన్నాయుడుతో సమావేశమయ్యారు. దర్శి అభివృద్ధికి భవిష్యత్తు డాక్టర్ లక్ష్మి అని అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

దర్శిలో పార్టీని పునర్ నిర్మించి పట్టు సాధించాలని కోరారు. అటు ప్రభుత్వం ఇటు పార్టీ లక్ష్మీకే అండగా ఉంటుందని దర్శి అభివృద్ధికి ముందుండి పని చేయాలని కోరారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి అచ్చంనాయుడుకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సోదరిగా నన్ను ఆదరించి అభిమానించి అండగా ఉన్నందుకు దర్శి అభివృద్ధికి సహకరిస్తామని మాట ఇవ్వడం నాకెంతో ఆనందంగా ఉందని లక్ష్మి



తెలిపారు. దర్శి అభివృద్ధిలో ప్రణాళిక బద్ధంగా రైతులకు మేలు చేసే విధంగా సాగునీటికి శాశ్వత పరిష్కారాన్ని చూపేందుకు రైతుల కష్టాలను తీర్చేందుకు అనుభవజ్ఞులైన అచ్చెన్నాయుడు రాష్ట్రంలో రైతులకు ముఖ్యంగా దర్శి ప్రాంత అభివృద్ధికి ఎంతో మేలు చేస్తారని ఆశిస్తూ ఆయన సహకారానికి మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమాన్ని పరుగులు తీయిస్తాం..

- హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ
- బాబు నమ్మకాన్ని వమ్ము చేయను
- పదవీబాధ్యతలు స్వీకరించిన మంత్రి డోలా


అమరావతి,మహానాడు:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

రాష్ట్ర సచివాలయం మూడవ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, గ్రామ సచివాలయ, వాలంటీర్ల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడు చున్న డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సి.ఈ.సి (80 సీట్స్) తోపాటు ఎం.పి.సి 40 సీట్స్, బైపీసి 40 సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ, పైలట్ ప్రాజెక్ట్ క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాల కు సరఫరా చేయబడిన కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు మొదలగు సామగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ను మంజూరు చేస్తూ, అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్‌పై మంత్రి సంతకాలు చేశారు. ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్ర మంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘిక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పనిచేస్తుంది అని, ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు.

2023-24 సంవత్సరానికి వివిధ పథకాలు ద్వారా ఉన్న బకాయిలను విలేకరులకు మంత్రి వివరించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ల పథకం క్రింద మొత్తం రూ.2,505.56 కోట్లు



ఉండగా ఎస్.సి విద్యార్థులకు రూ.131.82 కోట్లుబీ వసతి నిర్వహణ రుసుము క్రింద బకాయిలు మొత్తం రూ.895 కోట్లు ఉండగా ఎస్.సి విద్యార్థులకు రూ.90.00 కోట్లుబీ హాస్టల్ బిల్స్ మొత్తం రూ.20.71 కోట్లుబీ పి.ఎం.ఈ.జి.వై పథకం క్రింద రూ.62.30 కోట్లుబీ ఎన్.టి.ఆర్. విద్యోన్నతి పథకం క్రింద మొత్తం రూ.1.99 కోట్లుబీ అంబేద్కర్ విదేశీ విద్యా పథకం క్రింద రూ.5.69 కోట్లుబీ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద రూ.60.10 కోట్లుబీ ఎస్సీ.ఎస్టీస్ చట్టం మానిటరీ రిలీఫ్, కులాంతర వివాహాల (ఎస్సీస్) కొరకు మొత్తం రూ.21.87 కోట్లు స్థూలంగా అన్ని పథకములకు విడుదల కావలసిన మొత్తం రూ.3,573.22 కోట్లు అని, ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీకి చెందిన బిల్లులు 2019-24 వరకు మొత్తం రూ.243.34 కోట్లు ఉన్నాయని మంత్రి వివరించారు.

సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని, వికలాంగులకు ప్రత్యేక పాఠశాలలు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయ డమే కాకుండా, వారికి జీవనోపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేస్తామని, వయో వృద్ధుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, గ్రామ వార్డు, సచివాలయాల ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కె.హర్ష వర్ధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు.


## త్రాగునీటి కాలుష్యంపై అందే ఫిర్యాదులపై
# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- గుంటూరు తూర్పు ఎంఎల్ఏ మహ్మద్ నసీర్ అహ్మద్,నగర కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు, 26 జూన్, మహానాడు:

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి సరఫరా జరిగే సమయాల్లో శ్యాంపిల్స్ విరివిగా తీయాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో గుంటూరు తూర్పు ఎంఎల్ఏ మహ్మద్ నసీర్ అహ్మద్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి త్రాగునీటి సరఫరా, డ్రైన్లలో ఉన్న పైప్ లైన్ల షిఫ్టింగ్‌పై సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయం వారిగా ప్రతి ఎమినిటి కార్యదర్శి తప్పనిసరిగా త్రాగునీటి సరఫరా సమయంలో శ్యాంపిల్స్ సేకరించాలని ఆదేశించారు. త్రాగునీరు ఎక్కడైనా కలుషితంగా సరఫరా జరిగితే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. నగరంలోని అన్ని యుజిడి లైన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, సుద్దపల్లి డొంకలోని యుజిడి ట్రీట్మెంట్ ప్లాంట్ పక్కాగా పని చేసేలా ఈఈ కోటేశ్వరరావు నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏఈలు తమ పరిధిలోని వాటర్ శ్యాంపిల్స్ లో ఎక్కడైనా ఫిర్యాదు వస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి కాలుష్యంపై అందే ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం



చేశారు.

ఎంఎల్ఏ మహ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో నగర ప్రజలు కొందరు డయేరియా లక్షణాలతో చికిత్స పొందుతున్నారని, గుంటూరు నగరంలో గతంలో జరిగిన డయేరియా ఘటనలను దృష్టిలో ఉంచుకొని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటి పైప్ లైన్‌లు ఎక్కడైనా డ్రైన్లలో ఉంటే వాటిని తక్షణం లిఫ్ట్ చేయాలన్నారు. ప్రత్యేకంగా మద్దిరాల కాలని, బసవతారకరామ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి త్రాగునీటి శ్యాంపిల్స్ తీయాలన్నారు. డ్రైన్లు ఎక్కడైనా స్టాగ్నేషన్ అయితే వెంటనే కచ్చా డ్రైన్‌లు ఏర్పాటు చేసి మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సమావేశంలో ఎస్.ఈ. శ్యాం సుందర్, సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, కొండారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తలిదండ్రులూ.. మీ పిల్లలను ఓ కంట కనిపెట్టండి

- డ్రగ్స్ బారిన పడకుండా చూడటం అందరి బాధ్యత
- సర్కారుమీద బాధ్యత వదిలేస్తే సరిపోదు
- తలిదండ్రులు, టీచర్ల పైనా బాధ్యత
- సమాజం దారి తప్పకుండా చూద్దాం
- డ్రగ్స్‌పై రేవంత్ సర్కారు ఉక్కుపాదం
- మంత్రులు జూపల్లి, సీతక్క

హైదరాబాద్,మహానాడు:

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దురలవాటు - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, DEPWD ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్ అవేర్నెస్ పై అగ్ర నటుడు, పద్మ విభూషణ్ చిరంజీవి.. సందేశంతో కూడిన థియేట్రికల్ అడ్వటైజ్మెంట్ వీడియోను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం పోస్టర్ ను, టీజీ న్యాబ్ ఎస్పీ బాస్కర్ రచించిన... రామ్ మిర్యాల పాడగా సీనియర్ నటులు సమన్ నటించిన ప్రజల తెలం గాణ పౌరులారా రండి అనే పాటను మంత్రులు ఆవిష్కరిం చారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ఏమన్నారంటే.. సకల జీవ కోటిలో మానవ జన్మ ఉత్కృష్టమైనది. కానీ చెడు అలవాట్ల ద్వారా అనారోగ్యం పాలై చాలా మంది అర్ధంతరంగా తనువు చాలిస్తున్నారు. ఉగ్రవాదం తర్వాతప్రపంచానికి మాదక ద్రవ్యాల వినియోగం అంతటి పెను సవాలుగా మారింది. చాలా మంది తెలియకుండానే డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారు.

మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు.. శారీరక, మానసిక రుగ్మతలను కలిగించడమేకాక, సమాజంలో నైతిక విలువలను దారుణంగా దిగజారుస్తున్నాయి. మత్తు పదార్థాలు రకరకాల రూపంలో పాఠశాల, కళాశాలల విద్యార్థులకు చేరడం ఆందోళన కలిగిస్తోంది. ధూమపానం మద్యపానంతో సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా మాదక ద్రవ్యాల దాక విస్తరిస్తుంది. తెలంగాణలో సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడానికి ప్రత్యేక కార్యాచరణ రూపోదించి.. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రాన్ని చేయాలని భావించి ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఈ నేపథ్యంలోనే మాదక ద్రవ్యాల నియంత్రణకు ంవశ్రీఖఅస్త్రుఖఅఖ Anti-Narcotics Bureau (TG-NAB) బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. TG-NAB, ఎక్సైజ్, పోలీస్, రైల్వే పోలీస్ శాఖలు బహుముఖ వ్యూహంతో..సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ఇందులో భాగంగానే డ్రగ్స్, అక్రమ మద్యం, కల్తీ కల్లు, గుడుంబా, దేశీదారు, గుట్కా, జర్దా లాంటి ఇతర మత్తు పదార్థాల నియంత్రణే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుంది. నేరస్థులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. వాటి




రవాణాను సమర్థంగా నిరోధించడం, తయారీదారులు, రవాణా చేస్తున్న వారికి కఠిన శిక్షలు పడేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తాం. ఎన్ని చేసిన యువత, విద్యార్థుల ఆలోచన ధోరణి మారాలి. పిల్లలను.. తల్లిదండ్రులు ఓ కంట కనిపెడు తుండాలి. విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటలకు సమయం కేటాయించాలి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. ప్రభుత్వ చర్యలతో పాటు ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా ఎంతో అవసరం. మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్న..వాటికి అలవాటు పడ్డవారి సమాచారాన్ని పోలీసులకు చెరవేయాలి. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ఎన్ని నిధులైన వెచ్చించడానికి వెనుకాడేది లేదు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క ఏమన్నారంటే.. మాదకద్రవ్యాల మాఫియా ప్రపంచాన్ని గడగడలాడిస్తుంది. మాఫియా కోట్లాది రూపాయలు కొల్లగొడుతుంది. గంజాయి జాడ్యం గ్రామాలకు విస్తరించింది. యువత, విద్యార్థులు ఈ మహమ్మారి బారిన పడుతున్నారు. కుటుంబాలు చితికిపోతున్నాయి. మానసిక కుంగుబాటుతో పాటు అచేతనంగా మిగిలిపోతున్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే సమాజంలో తలెత్తుకు తిరగలేరు.

సమాజం మత్తు బానిసలను చీడపురుగుల చూస్తుంది అని గ్రహించాలి. గంజాయి మత్తులో లైంగిక దాడులు, హత్యలు చేస్తున్నారు.పెద్దపల్లి లో చిన్నారిపై లైంగిక దాడి, హత్య ఘటన బాధించింది.మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలి. విద్యార్థులు, యువత తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా నడుచుకుని వారి కలలను సాకారం చేయాలి.

క్షణికావేశంలో చేసే తప్పిదాల వల్ల బంగారు భవిష్యత్ నాశనం అవుతుందని గుర్తెరిగి నడుచుకోవాలి. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ లకు, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మాదక ద్రవ్యాలు సరపరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.. ఈ కార్యక్రమంలో ఇండియన్ విమెన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ పద్మశ్రీ మిథాలి రాజ్, సీనియర్ నటులు సుమన్, యువ హీరో (హన్ మాన్ ఫేం) శ్రీ తేజ సజ్జ, డీజీపీ రవి గుప్తా, హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, డీసీఏ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, ఐజూఔణ డైరెక్టర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# న్యూక్లియర్ పవర్ రంగంలోకి ఎం.ఈ.ఐ.ఎల్.

- ఎన్‌పీసిఐఎల్ నుంచి 13 వేల కోట్ల ఈపీసి కాంట్రాక్ట్ దక్కించుకున్న మేఘా ఇంజనీరింగ్
- బుధవారం బిడ్ తెరిచిన ఎన్ పీ సి ఐ ఎల్
- తక్కువ కోట్ చేసి మొదటి స్థానంలో నిలిచిన ఎంఈఐఎల్
- క్యూ సిబిఎస్ పద్ధతిలో ఎన్‌పీసిఐఎల్‌లో ఇదే పెద్ద టెండర్

హైదరాబాద్, జూన్ 26,మహానాడు:

కర్ణాటక రాష్ట్రంలోని కైగా వద్ద 14 వందల మెగా వాట్ ఎలక్ట్రికల్ (ఎం డబ్ల్యూ ఈ) అణు విద్యుత్ కేంద్ర నిర్మాణానికి న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (ఎన్ పీ సి ఐ ఎల్) పిలిచిన టెండర్లలో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) అగ్రస్థానంలో నిలిచింది.

ఈ పీ సి పద్దతిలో నిర్మించె ఈ అణువిద్యుత్ కేంద్ర నిర్మాణ భారీ కాంట్రాక్టు ను మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్ ) చేజిక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అణు ఇంధనశాఖ పరిధిలోని ఎన్ పీ సి ఐ ఎల్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్స్ట్రక్షన్ (ఈ పీ సి ) పద్దతిలో ఈ రియాక్టర్ల నిర్మాణానికి గత ఏడాది మే నెలలో టెండర్లు పిలిచింది. అదే ఏడాది అక్టోబర్ నాలుగున టెండర్ల దాఖలుకు తుది గడువుగా నిర్ణయించారు.

ఆ తరువాత రోజు అక్టోబర్ ఐదున సాంకేతిక బిడ్లను తెరిచారు. ఈ ఏడాది జూన్ 26న (బుధవారం) ప్రైస్ బిడ్లను తెరిచారు. ఈ బిడ్ లో తక్కువ ధరను కోట్ చేసి ఎం ఈ ఐ ఎల్ తోలి స్తానం లో నిలిచినట్లు సంస్థ డైరెక్టర్ సి హెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ టెండర్ ప్రక్రియలో ఎల్ అండ్ టి , బి హెచ్ ఈ ఎల్ కూడా పాల్గొన్నాయి. ఈ రెండు, సంస్థలు ఎక్కువ ధరను కోట్ చేసి రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఎం ఈ ఐ ఎల్ రూ 12,799. 92 కోట్ల ధరను కోట్ చేసి మొదటి స్థానంలో నిలిచింది.

టెండర్ల విధానంలో ఎన్ పీ సి ఐ ఎల్ క్వాలిటీ కం కాస్ట్ బేస్డ్ (క్యూ సి బి ఎస్ ) విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఈ సంస్థ పిలిచిన టెండర్లలో ఇదే పెద్దది. టెండర్ ఖరారు కు ముందు ఎన్ పీ సి ఐ ఎల్ నాణ్యతా ప్రమాణాలు, ఖర్చు నియంత్రణ ఇతర అంశాలపై అంచనాలు వేసింది. 13 వేల కోట్ల విలువ కలిగిన కాంట్రాక్టును ఎంఈఐఎల్ తొలిసారిగా దక్కించుకుని అణు ఇంధన రంగంలోకి ప్రవేశించిందని సుబ్బయ్య తెలిపారు. ఇది తమ సంస్థ ప్రయాణంలో ఒక మైలు రాయి అని ఆయన తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలిచిన సందర్భంగా మరియు వినుకొండ నియోజకవర్గం నుంచి జీవీ ఆంజనేయులు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా వెల్లటూరు గ్రామం నుండి తిరుమల దేవస్థానం వరకు పాదయాత్రగా గోవిందు లక్ష్మీనారాయణ యాదవ్ చేస్తున్న.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మరియు మండల నాయకులు వెల్లటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







## రామోజీరావు సంస్మరణ సభకు అన్ని ఏర్పాట్లు

- మంత్రి కొలుసు ఆదేశం
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సత్యకుమార్, కొల్లు రవీంద్ర, రామానాయుడు

పెనమలూరు,మహానాడు:

స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు.

ఈనెల 27వ తేదీ పెనమలూరు మండలం తాడిగడప-ఎనికెపాడు 100 అడుగుల రోడ్డు అనుమోలు గార్డెన్స్‌లో నిర్వహించనున్న రామోజీరావు సంస్మరణ సభ కార్యక్రమం ఏర్పాట్లు బుధవారం పలువురు మంత్రులు పరిశీలించారు.

రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, ఏపీ సి ఆర్ డి ఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, సృజన, ఇరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, అధికారులతో కలిసి మంత్రి కొలుసు పార్థసారథి ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. పేదల ఆర్థిక పరిస్థితులు వారి అవసరాలకు అనుగుణంగా మెరుగుపరచిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని, చిన్న బడ్జెట్‌తో గొప్ప సినిమాలు తీసి గొప్ప విజయాలు సాధించి సినీ రంగానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ముఖ్యంగా రైతులను ఎడ్యుకేట్ చేసేందుకు అన్నదాత పత్రిక ద్వారా ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆయన చేసిన సేవలను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని, సినీ రంగ ప్రముఖులు ఎందరో ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారన్నారు.

రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వర్గీయ రామోజీరావు పత్రికా, సినీ రంగానికి ఎనలేని సేవలు చేశారని, వారికి ఘనంగా నివాళులర్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, దేశవ్యాప్తంగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని, ఇందుకోసం అధికారులు సకల ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖ ఐజి అశోక్ కుమార్ ,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, సంపత్ కుమార్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రమణ్యం, అదనపు సంచాలకులు వాణి, సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు కిరణ్, కస్తూరి, సిఐఇ మధుసూదన్, ఆర్ ఐ ఈ కృష్ణారెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

### జీహెచ్ఎంసీ ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్
## కమిషనర్‌గా ఎ.వి. రంగనాథ్

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జీహెచ్ఎంసీ ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ నూతన కమిషనర్ గా నియమించబడిన ఏ.వి. రంగనాథ్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన కమిషనర్‌ను మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. నూతన ఉద్యోగ భాధ్యతలను కూడా ఎప్పటి లాగానే విజయవంతంగా కొనసాగించాలని వారు కోరారు.





## సమ్మె విరమించిన జూడాలు

- జూనియర్ డాక్టర్లు చేసిన డిమాండ్లకు ప్రభుత్వం సానుకూల స్పందన రావడంతో సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించిన జూనియర్ డాక్టర్లు
- మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు
- దామోదర్ రాజనర్సింహ, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన జూడాలు.
- రాష్ట్ర వైద్య చరిత్రలో చారిత్రాత్మక దినోత్సవం
- దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర వైద్య చరిత్రలో చారిత్రాత్మక దినోత్సవం. జూనియర్ డాక్టర్లు గతంలో రెండు సార్లు స్టైఫండ్‌ల విడుదల గురించి మా దృష్టికి తెచ్చారు. చాలా ఏళ్లుగా సమస్యలు ఉన్నాయని చేప్పారు. గ్రీన్ ఛానెల్ ద్వారా స్టైఫండ్, వసతి భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యులకు రక్షణ కావాలని కోరారు. దీనిపై జరిగిన చర్చలు ఫలించాయి. జూడాల సమస్యల పరిష్కారం కోసం 406 కోట్ల జీవో విడుదల చేసాం.

మా శాఖ అధికారులు ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను సందర్శించి హాస్టల్ లు నిర్మించాల్సిన అవసరం ఉందని తేల్చారు. ఉస్మానియా మెడికల్ కాలేజిలో హాస్టల్‌లు, రోడ్‌ల నిర్మాణం, మరమతుకు 121 కోట్లు కేటాయించాము. గాంధీ మెడికల్ కాలేజీకి 79 కోట్లు మంజూరు చేశాం. కాకతీయ మెడికల్ కాలేజీలో రోడ్‌ల పునరుద్ధరణకు 3.5 కోట్లు కేటాయించాము. ఉస్మానియా ఆస్పత్రిలో కొత్త భవన నిర్మాణం అంశం కోర్ట్‌లో ఉంది. కొత్త భవన నిర్మాణానికి మేము సానుకూలంగా ఉన్నాం. సరైన సమయంలో ప్రభుత్వం ఉస్మానియా కొత్త భవనంపై నిర్ణయం తీసుకుంటుంది.

పేదలకు జిల్లా స్థాయిలోనే మెరుగైన వైద్యం అందించాలని చూస్తున్నాం. విద్య, వైద్యం ప్రతి పేదవాడికి సంబందించిన విషయం. ప్రమాణాలతో కూడిన విద్య, మెరుగైన వైద్యం అందించడం మా బాధ్యత. మొబైల్ ఫుడ్ ల్యాబ్స్ సంఖ్య పెంచుతున్నాం. ఫుడ్, డ్రగ్స్ ల్యాబ్‌లని మరింత బలోపేతం చేస్తాం.

వైద్య ఆరోగ్య శాఖ పాలసీలో మార్పులు తీసుకురాబోతున్నం. జూడాలకు ధన్యవాదాలు. రాజకీయాలు అవసరం లేదు.

గత ప్రభుత్వం తొమిదిన్నర సంవత్సరాలుగా జూడాలను



పట్టించుకోలేదు. దీర్ఘకాలంగా జూడాల డిమాండ్లు పెండింగ్ లో ఉన్న గత ప్రభుత్వం నెరవేర్చలేదు. మా ప్రభుత్వం కేవలం 11 రోజుల్లో 600 కోట్ల BRO విడుదల చేసి మా చిత్తశుద్ధి చూపించాం. మెరుగైన వైద్య, విద్య అందిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### నాణ్యమైన వైద్య విద్యను అందించే బాధ్యత ప్రభుత్వానిది: ఉస్మానియా జూడాలు

మా స్టయిపెండ్ అంశంలో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చారిత్రక నిర్ణయం. ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనం నిర్మాణంపై స్పష్టత రాలేదనే బాధలో మేము ఇవ్వాళ సమ్మె కొనసాగిచాం. కానీ మంత్రి దామోదర రాజనర్సింహ గారితో చర్చల అనంతరం సమ్మె విరమిస్తున్నాం.

## బోనాల జాతరతో తెలంగాణ ఖ్యాతి జగద్విాతం

- అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకూడదు
- అన్ని శాఖలు ప్రభుత్వ నిర్దేశాలను తప్పకుండా అమల్లో పెట్టాలి
- సాంస్కృతిక శాఖ బోనాల జాతరను శోభాయమానంగా చేపట్టాలి
- జూలై 5 లోగా జాతర పనులు పూర్తి చేయాలి
- సకాలంలో పనులు పూర్తిచేయని అధికారులపై క్రమశిక్షణా చర్యలుంటాయి
- ఆషాడ బోనాల జాతర ఏర్పాట్ల పై అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్ష

హైదరాబాద్, మహానాడు:

బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ నిర్దేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ఆషాఢ మాస బోనాలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఆషాడ బోనాల జాతర నిర్వహణ ఏర్పాట్ల పై బేగంపేట హరిత ప్లాజాలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ రావు, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి, డిజిపి రవి గుప్తా, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంత రావు, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ లు రామకృష్ణారావు, పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ఆలయాల కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి బోనాల జాతరను విజయవంతం చేయాలి

బోనాల పండుగ నిర్వహణలో జిహెచ్ఎంసిది కీలక పాత్ర అని మంత్రి సురేఖ అన్నారు. సానిటేషన్, ఫాగింగ్, పార్కింగ్ స్థలాలు, రోడ్ల నిర్వహణ, మహిళలకు ప్రత్యేక టాయిలెట్ల ఏర్పాటు వంటి ఎన్నో కార్యక్రమాలను జిహెచ్ఎంసి ప్రణాళికా బద్ధంగా సమన్వయం చేసుకుంటు సాగాల్సి ఉందని అన్నారు. హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి దేవాలయాలకు వచ్చే భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు సప్లై చేయడంతో పాటు మురుగనీటి నిర్వహణలో శ్రద్ధను కనబరచాలని మంత్రి సూచించారు.



భక్తులు వరుసక్రమంలో దైవ దర్శనం చేసుకునేలా, వరుసలను అతిక్రమించకుండా తగిన ఎత్తులో బారికేడ్లను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశనం చేశారు. అత్యవసర ద్వారాల వద్ద వాలంటీర్లను పెట్టాలని సూచించారు. పోలీస్ శాఖ బాంబు స్క్వాడ్ లతో నిరంతరం చెకింగ్ లు చేస్తూ, మఫ్టీ పోలీసులతో నిరంతర నిఘాను చేపడుతూ, లా అండ్ ఆర్డర్ ను పకడ్బందీగా అమలుచేయాలని ఆదేశించారు. విద్యుత్తు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అనుక్షణం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

అగ్నిమాపక శాఖ తమ సిబ్బందితో పాటు వాలంటీర్లను ఎంపిక చేసుకుని వారికి తగిన శిక్షణనిచ్చి దేవాలయాల వద్ద వార సేవలను వినియోగించుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఆరోగ్య శాఖ అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ నిచ్చేలా దేవాలయవాల వద్ద సేవలందిస్తున్న ఇతర శాఖల సిబ్బందికి శిక్షణనివ్వాలని మంత్రి సూచించారు. వృద్ధులు, వికలాంగులకు దైవదర్శనం కల్పించేందుకు బ్యాటరీ వాహనాలను వినియోగించాలని అధికారులను ఆదేశించారు.

దేవాలయాలు, బస్‌స్టాప్‌లలో పాలిచ్చే తల్లులకు ఇబ్బందులు కలగకుండా లాక్టేషన్ గదులను తప్పక ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. దూర ప్రాంతాల నుంచి ప్రయాణాలు చేసి వచ్చి, దైవదర్శనం కోసం లైన్లో వేచి ఉండాల్సిన పరిస్థితుల నేపథ్యంలో చిన్నపిల్లలు అలసిపోకుండా వారికి బాలామృతం వంటి పోషకాహారన్ని అందిచేందుకుగాను అంగన్వాడీ ఉద్యో



గులకు బాధ్యతలు అప్పగించాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. వాలంటీర్లను భక్తులు సులభంగా గుర్తు పట్టేందుకు వీలుగా వారికి డ్రెస్ కోడ్‌ను కేటాయించాలని అన్నారు.

తెలంగాణ దేవాదాయశాఖ ఆధ్యాత్మిక, భక్తి సంబంధమైన ప్రసారాలకై ప్రత్యేకంగా ఛానెల్‌ను తెచ్చే దిశగా ప్రయత్నాలు చేయాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖను ఆదేశించారు. ఆషాడ బోనాల జాతరను గ్రంథస్తం చేయడంతో పాటు డాక్యుమెంటరీని రూపొందించాలని సూచించారు. సినిమా థియేటర్స్ లో బోనాల జాతరపై అడ్వర్టైజ్ మెంట్‌లను ప్రసారం చేసే దిశగా సినీ పరిశ్రమతో చర్చించాలని అన్నారు.

బోనాల నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో అదనపు సర్వీసులను నడపడంతో పాటు, రాత్రి సమయాన్ని పొడిగించాలని సూచించారు. అమ్మవారి ఘటం ఊరేగింపు నిమిత్తం కర్నాటక నుంచి తెప్పిస్తున్న ఏనుగు (రూపవతి) రవాణా ఎంతవరకు వచ్చిందని మంత్రి ఆరా తీశారు. జాతరలో వినియోగించుకునే సమయంలో ఏనుగును ప్రశాంతంగా వుంచాలని, తగిన విశ్రాంతి నివ్వాలని అటవీశాఖ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు.

### చప్పట్లతో కొండా సురేఖకు మద్దతు పలికిన సమావేశం

బోనాల జాతరను శోభాయమానంగా తీర్చిదిద్దటంలో సాంస్కృతిక శాఖది ప్రత్యేక పాత్ర అని మంత్రి అన్నారు. బోనాల జాతర సందర్భంగా చేపట్టే సాంస్కృతిక ప్రదర్శనల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. జానపద కళాకారులకు తగిన అవకాశాలు కల్పించి, వారిని ప్రోత్సహించాలని, జానపద కళలను బతికించాలని మంత్రి సురేఖ సాంస్కృతిక శాఖను ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటి సభ్యులు చప్పట్లతో మంత్రి సురేఖకు మద్దతు తెలిపారు.

### 'తగ్గేదే లే' అన్న మంత్రి సురేఖ

దేశరాజధాని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ లోనూ, అమెరికా, కెనడా, యుకె, ఆస్ట్రేలియాల్లో జరుగుతున్న బోనాల జాతర ఉత్సవాల గురించి మంత్రి సురేఖ అధికారుల నుంచి సమాచారాన్ని సేకరించారు. తనతో పాటు మహిళా అధికారులు ఈ బోనాల ఉత్సవాల్లో పాల్గొనే అవకాశాలను పరిశీలించాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఫ్రీ బస్సు సౌకర్యాన్ని ప్రస్తావిస్తూ ఫ్రీ బస్సు పథకంతో మగాళ్ళకు బస్సుల్లో సీట్లే దొరకటం లేదు, ఇక విమానాలను కూడా విడిచిపెట్టరా అని నవ్వుతూ ప్రశ్నించారు. దీంతో మంత్రి సురేఖ తగ్గేదే లే అనడంతో సమావేశంలో నవ్వులు విరబూశాయి.

మహిళలు తమ ప్రతిభాపాటవాలను చాటుతూ అంతర్జాతీయంగా సత్తా చాటుతున్నారని, రాబోయేది మహిళల రాజ్యమేనని ఈ సందర్భంగా మంత్రి సురేఖ సమావేశాన్ని ఉద్దేశించి అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024




# అధైర్యపడొద్దు... అండగా ఉంటా!

- "ప్రజాదర్బార్"కు తరలివచ్చిన ప్రజలకు లోకేష్ భరోసా
- సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులు తీరిన జనం

**అమరావతి**

కష్టాల్లో ఉన్నవారికి అండగా నేనున్నానంటూ సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్"కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో బుధవారం నిర్వహించిన "ప్రజా దర్బార్"కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్ ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని యువనేత హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీనిని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచాలని కోరారు.

పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వడం లేదని, అందుకయ్యే గ్యాస్ కూడా తమ జీతం డబ్బుల నుంచే ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలను వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ప్రజాదర్బార్ కు వచ్చామన్నారు.

ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## దివ్యాంగ పెన్షన్ అందించండి

దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగించే తాను అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితం అయ్యానని, పెన్షన్



మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు.

విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తనకు నాలుకు చక్రాల మీటర్ సైకిల్ ఇప్పించి ఆదుకోవాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన ఎస్.రమేష్ విన్నవించారు.

మంగళగిరి పట్టణంలో ఆశావర్కర్లుగా పనిచేస్తున్న తమకు పనికి తగ్గ జీతం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సెలవులు మంజూరు చేయించాలని ఆశావర్కర్లు కోరారు.

2022 సంవత్సరంలో వెలువడిన 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని ఏపీ నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం కొమ్మాది గ్రామంలో నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పి.సన్యాసిరావుపై చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన బి.ప్రవీణ్ కుమార్ కోరారు. పరిమి కాలువ కింద తనకు మంజూరు చేసిన ఎకరం బంజరు భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఈ.విజయకుమారి కోరారు.

డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన టి.కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.




















జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 27, జూన్ 2024







# మీరు పడ్డ కష్టాలన్నీ నాకు గుర్తున్నాయి..

- మీ ఆత్మస్థైర్యం ముందు నాటి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదు
- పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులిచ్చే బాధ్యత నాది
- గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయొద్దు
- గత ప్రభుత్వానికి...మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి
- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**కుప్పం,మహానాడు:**

వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు పడ్డ కష్టాలన్నీ తనకు గుర్తున్నాయని... కష్టపడి పని చేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీని బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు నేతలు, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు. కుప్పం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు బుధవారం సమావేశ మయ్యారు. గత ఐదేళ్ల పనితీరును, ఎన్నికల్లో అవలంభించిన విధానాలపై చంద్రబాబు సమీక్షించారు.

2029 ఎన్నికలకు ఏ ప్రణాళికతో పనిచేయాలో నేతలు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...."8 సార్లు నేను కుప్పం నుండి ఎమ్మెల్యేగా గెలిచాను. గత ఐదేళ్లలో పాలనలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు ఏనాడూ చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బతీయాలని చూశారు. స్థానిక నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి, ప్రలోభాలకు గురిచేసి నాయకత్వాన్ని దెబ్బ తీయాలని చూశారు. అయినా వారి ఎత్తులు సాగలేదు.

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నేను జిల్లా పర్యటనకు వస్తే జీవో-1 తెచ్చి రాకుండా అడ్డుకున్నారు. నిరసన తెలిపిన కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారు.

అక్రమంగా 10 మందిని అరెస్టు చేసి 30 రోజుల పాటు జైల్లో పెట్టారు. ఇలా ఒకటని కాదు...అన్ని విధాలుగా ప్రయత్నించి కుప్పంలో టీడీపీని దెబ్బకొట్టాలని చూశారు. వాటన్నింటిని తట్టుకుని మీరు పని చేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నాటి ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చులేదు.

సామాన్య కార్యకర్తలను మంత్రులు, ఎంపీలను చేసిన చరిత్ర టీడీపీది

"నాపై రెండు గురుతర బాధ్యతలున్నాయి. ఒకటి కుప్పంను దేశంలోనే నెంబర్ -1 నియోజకవర్గంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడం. రెండు కుప్పంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం. మీరంతా ప్రజలతో మమేకమై బాగుండాలి. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయొద్దు. గత ప్రభుత్వానికి...మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి.

మనమంతా క్రమశిక్షణ, బాధ్యతతో ఉండాలి. బాగా పని చేస్తే ఏ స్థాయి నాయకుడు అయినా...వారి ఇంటికి వెళ్లి నేనే అభినందనలు తెలుపుతా. నా చుట్టూ తిరగకుండా పార్టీపై దృష్టి పెట్టాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు, మంత్రులుగా చేసిన చరిత్ర మన టీడీపీకి ఉంది. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పూచి నాది." అని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.











జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 27, జూన్ 2024

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన కేటీఆర్





హైదరాబాద్, మహానాడు:
సతీమణి మరణంతో విషాదంలో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. అల్వాల్‌లోని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం నివాసానికి చేరుకొని రూపదేవి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి అర్పించారు.

ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కేటీఆర్ వెంట కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే సుమన్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు



జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమ్రపాలి, ఐఏఎస్..
జీహెచ్ఎంసి బాధ్యతల నుండి రిలీవ్ అయిన రోనాల్డ్ రోస్, ఐఏఎస్..



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికైన గ్రూప్ 1 అధికారులు భేటీ అయ్యారు. తమ సమస్యలను వివరించారు.



## మోదీతో దత్తాత్రేయ భేటీ

- కుటుంబసభ్యులతో ప్రధానిని కలిసిన గవర్నర్ బండారు దత్తాత్రేయ
- మోదీని అభినందించిన గవర్నర్ దత్తాత్రేయ
- 'విరాట్ స్వరూప్' విగ్రహాన్ని ప్రధానికి బహుకరించిన బండారు





న్యూఢిల్లీ,మహానాడు:
హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన కుటుంబ సభ్యులతో కలిసి న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్ కృష్ణ భగవానుని 'విరాట్ స్వరూప్' విగ్రహాన్ని ప్రధానికి బహూకరించారు.

వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. హర్యానా చరిత్ర, సామాజిక-సాంస్కృతిక వారసత్వం, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై గవర్నర్ ప్రధాని మోదీతో చర్చించారు.

గవర్నర్ సతీమణి బండారు వసంత, ఆమె కుమార్తె బండారు విజయలక్ష్మి, అల్లుడు డాక్టర్ బి జిగ్నేష్ రెడ్డి, బండారు శివ శంకర్, గవర్నర్ మనవరాళ్లు యశోధర రెడ్డి, వేదాంషి రెడ్డి కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మిస్ యశోధర మిస్ వేదాన్షి కూడా ప్రధాని కోసం హిందీలో రెండు పాటలు పాడారు. ఈ పాటలు - "మాం సే జ్యాదా మాత్రభూమి కో జిసనే మాన్ దియా, ఖుద్ కా జీవన్ భీ జైసనే" దిల్ పే హాథ రఖ్ కే యే కసమ్ లే హమ్ సభీ, న జుకేగా దేశ్ అపనా న జుకేంగే హమ్ కభీ!" వారి పాటలకు ముగ్ధులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారిని అభినందించి ఆశీర్వదించారు.

## వేదుల వెంకటరమణ పిటిషన్‌ను డిస్మిస్ చేసిన హైకోర్టు

- వెంకటరమణపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరగాల్సిందే
- న్యాయం అమ్మకానికి గురవుతున్నదన్న భావనకు దారితీస్తుంది
- జస్టిస్ లక్ష్మణ్

హైదరాబాద్, జూన్ 26,మహానాడు:
హైకోర్టు న్యాయవాది వేదుల వెంకటరమణపై నమోదైన క్రిమినల్ కేసు కొట్టివేయాలని వేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. వెంకటరమణపై నమోదైన కేసులో దర్యాప్తు పెండింగులో ఉన్నందున కేసును కొట్టివేయజాలమని హైకోర్టు పేర్కొంది.

"పిటిషనరుకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలు తీవ్రమైనవి. ఈ న్యాయస్థానంలోని న్యాయమూర్తులకు లంచం ఇచ్చేందుకు డబ్బు వసూలు చేశాడని వచ్చిన ఆరోపణ న్యాయవ్యవస్థ స్వతంత్రతపైన తీవ్రమైన అనుమానాలు రేకెత్తిస్తుంది.
న్యాయం అమ్మకానికి గురవు తున్నదన్న భావనకు దారితీస్తుంది. అటువంటి తీవ్రమైన ఆరోపణలపై తప్పనిసరిగా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉంది" అని జస్టిస్ లక్ష్మణ్ స్పష్టం చేశారు.

కేసులో తుది నివేదిక వచ్చేదాకా ఆయనను అరెస్టు చేయబోరని హైకోర్టు పేర్కొంది. వెంకటరమణ ఈ కేసు దర్యాప్తులో అధికారులకు సహకరించాలని, సహకరించకపోతే చట్టప్రకారం అధికారులు చర్యలు తీసుకోవచ్చునని కూడా హైకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తు అధికారులు చట్టప్రకారం నడుచుకోవాలని కోర్టు పేర్కొంది. తన భూమికి సంబంధించిన వివాదంపై సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణను ఆశ్రయించగా న్యాయమూర్తులను మేనేజ్ చేసి అనుకూల తీర్పు పొందేందుకోసమని తన నుంచి ఏడుకోట్ల రూపాయలు తీసుకున్నాడని నిమ్మ నారాయణ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు.





ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు సంస్మరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి నోవోటెల్ హొటల్‌కు వచ్చిన అతిధులు ఈనాడు ఎండీ కిరణ్, హిందు దినపత్రిక చైర్మన్ ఎన్.రామ్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి








## కార్యకర్తలతో కేసీఆర్ బిజీ బిజీ

- నేతలతో వరస భేటీలు
- కార్యకర్తల యోగక్షేమాలు అడుగుతున్న కేసీఆర్
- కార్యకర్తలతో ఫొటోలు
- మళ్లీ మనమే వస్తామన్న భరోసా
- నేతలతో తన అనుభవాలు పంచుకుంటున్న కేసీఆర్



ఎర్రవెల్లి,మహానాడు:
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ ఎస్ అధినేత కేసీఆర్ తో కార్యకర్తలు అభిమానుల సందర్శన గత వారం రోజులుగా కొనసాగుతూనే ఉన్నది. తమ అభిమాన నేతను చూసేందుకు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున ఎర్రవెల్లి నివాసానికి తరలి వస్తున్నారు. వచ్చిన ప్రతి కార్యకర్తను అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ప్రత్యేక సమయాన్ని కేసీఆర్ కేటాయిస్తున్నారు.

బుధవారం నాడు జనసందోహం తో ఎర్రవెల్లి పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలు మారు మోగాయి. కేసీఆర్ నివాసం అభిమానుల తాకిడితో కిక్కిరిసి పోయింది. కార్యకర్తలతో పాటు పలు నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎంఎల్సీలు, మాజీ చైర్మన్లు తదితర ముఖ్యనేతలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధినేత తో నిత్యం సమావేశమౌతున్నారు.

ఈ సందర్భంగా బుధవారం పలు నియోజక వర్గాల నుండి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు నాయకులతో వారి అభ్యర్థన మేరకు పార్టీ అధినేత కేసీఆర్ ఫోటోలు దిగారు. తనను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలు నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ వారి నడుమ మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా దాదాపు ఐదు గంటలపాటు ఓపికతో అధినేత సమయం కేటాయించారు.

ఈ నేపథ్యంలో బుధవారం నాడు కూడా అధినేత కేసీఆర్‌తో పార్టీకి చెందిన పలువురు ముఖ్యనేతలు సమావేశమైనారు. ఈ సందర్భంగా వారి కార్యకర్తలను తోడ్కొని పలు నియోజక వర్గాలనేతలు కేసీఆర్ గారికి పరిచయం చేస్తూ ఫోటోలు దిగారు. అధినేత కేసీఆర్ ను కలిసి మర్యాదపూర్వకంగా సమావేశమైన వారిలో సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు, బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,జమగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంఎల్సీ తాతా మధు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పార్టీ ముఖ్యనేతలు రాగిడి లక్ష్మారెడ్డి, సుధీర్ బాబు, కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి గౌడ్, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజినీ సాయిచంద్,తదితర నియోజకవర్గాల ముఖ్యనేతలు.. ఆయా జిల్లాల స్థానిక నాయకులు ఉన్నారు.

## బీఎస్ఎన్ఎల్ యూజర్ల డేటా మరోసారి హ్యాక్!

**ఆరునెలల్లో డేటా హ్యాక్ అవ్వడం రెండోసారి**

**5000 డాలర్లకు అమ్మకానికి పెట్టిన కిబర్‌ఫాంటోమ్**




ఢిల్లీ,మహానాడు:
ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ యూజర్ల డేటా మరోసారి లీకైంది. గత ఆరునెలల్లో డేటా హ్యాక్ అవ్వడం రెండోసారి. ఇందులో సిమ్‌కార్డ్ వివరాలు, అంతర్జాతీయ మొబైల్ చందాదారుల గుర్తింపు, హోమ్ లొకేషన్ వంటి సమాచారం ఉన్నట్లు అథెంటియన్ టెక్నాలజీస్ పేర్కొంది. బీఎస్ఎన్ఎల్‌కు చెందిన 278 జీబీ డేటా ఉందంటూ కిబర్‌ఫాంటోమ్ అనే వ్యక్తి 5000 డాలర్లకు అమ్మకానికి పెట్టినట్లు తన నివేదికలో పేర్కొంది.

## ప్రజలకు మెరుగైన ప్రయాణం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

- నరసరావుపేటలో హైటెక్ బస్సుల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట, మహానాడు:
ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని నరసరావు పేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఆర్టీసీ డీఎంతో కలిసి రెండు హైటెక్ బస్సుల్ని ప్రారంభించారు. గత ప్రభుత్వం ప్రజల అవస్థల్ని కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. డొక్కు బస్సులతోనే కాలం నెట్టుకొచ్చారే తప్ప బస్సులు కొనుగోలు చేయాలి, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఆలోచన ఏ రోజూ చేయలేదన్నారు. చివరికి ఆర్టీసీ టికెట్ ఛార్జీలు పెంచడం వారి దుర్మార్గ పాలనకు నిలువుటద్దం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కాలుష్య రహితమైన ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి తెలుగు దేశం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం,టీడీపీ నాయకులు కపిలవాయ విజయ్ కుమార్,పూదోట రాయన్న తదితరులు పాల్గొన్నారు.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, జూన్ 2024





ఈరోజు ఢిల్లీలో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాని మోడీతో పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## తుక్కు గూడ హామీ ప్రకారం రుణమాఫీ చేయకపోతే రైతులు తుక్కు రేగ్గొడతారు

- రుణ మాఫీ పై మాట తప్పితే ప్రజల్లో తిరగలేరు
- రేవంత్ రెడ్డిని హెచ్చరించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:
ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చాక, ప్రారంభ ముగింపు తేదీలు అంటూ షరతులు విధించడం రైతుల కు వెన్నుపోటు పొడవడమేనని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విరుచుకు పడ్డారు.

నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ రాష్ట్ర పథాదికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తుక్కు గూడ కాంగ్రెస్ సభలో హామీ ఇచ్చిన విధంగా సంపూర్ణంగా రెండు లక్షల రుణ మాఫీ చేయక పోతే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ తుక్కు రెగ్గొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు విత్తనాలు, నాట్లు వేస్తూ పెట్టుబడికి డబ్బులు లేక అల్లాడుతు ఉంటే రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ అంటూ రైతుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సేద్యం చేసే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇవ్వడానికి బ్యాంకు ల్లో బకాయి పడ్డ రైతులకు రుణ మాఫీ చేయడానికి ప్రభుత్వానికి చేతులు ఎందుకు రావడం లేదని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన ప్రకారం షరతులు లేకుండా రుణ మాఫీ చేయకపోతే, సేద్యం చేసే రైతుకు రైతు భరోసా ఇవ్వక పోతే బీజేపీ కిసాన్ మోర్చా చూస్తూ ఊర్కోదని రైతులతో కలసి అడుగడుగునా ప్రభు త్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారని దీనిపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, బస్వ పాపయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బూనేటి మారుతి కిరణ్ గౌడ్, కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి, చిలుకూరి రమేష్, సర్విగారి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జగన్ ప్రతిపక్ష నాయకుడు కాదు..


## ఫ్లోర్ లీడర్ మాత్రమే..

**- మంత్రి పయ్యావుల కేశవ్**

అమరావతి,
జగన్ ప్రతిపక్ష నేత కాదని వైఎస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ మాత్రమేనని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. మొత్తం సభ్యుల్లో పదో వంతు ఉంటనే ప్రతిపక్ష నేత హెూదా వస్తుందన్నారు. ఆ విషయం తెలుసు కోకుండా లేఖలు రాయడం సిగ్గు చేటన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

వైఎస్సార్సీపీ అధినేత జగన్ ప్రతిపక్ష నేత కాదని ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి ఫ్లోర్ లీడర్ మాత్రమేనని ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఆ హెూదా రావడానికి ఆయనకు ఓ పదేళ్లు పడుతుందని వ్యాఖ్యానించారు.

జగన్‌కు అప్పుడైన కేసీఆర్ కూడా గతంలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష



హెూదా ఇవ్వలేదని గుర్తుచేశారు.

స్పీకర్కు లేఖ రాసి జగన్ బెదిరించే ప్రయత్నం చేశారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కేవలం మద్యం, ఇసుక ఖాతాల పుస్తకాలే కాకుండా శాసనసభ, పార్లమెంటరీ నిబంధనలు ఉండే కౌల్ అండ్ షక్దర్ పుస్తకం, అసెంబ్లీ రూల్ బుక్ చదవాలని సూచించారు. ప్రతిపక్ష హెూదా కోసం రాసిన లేఖ సలహాదారు సూచనల మేరకే రాశారా అని ఆయన ఎద్దేవా చేశారు.

## ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ జోక్యం ఉండొద్దు!

- టీచర్లపై అనవసర యాప్‌ల భారాన్ని తగ్గించండి
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య తగ్గుదలపై నివేదిక ఇవ్వండి
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



అమరావతి,మహానాడు:
ఇకపై ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా జరిగాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలో చేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సచివాలయంలో బుధవారం సాయంత్రం దాదాపు 3గంటలపాటు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

ఉపాధ్యాయుల బదిలీల విషయంలో గతంలో మాదిరి రాజకీయ వత్తిళ్లకు తావులేకుండా విధివిధానాలని రూపొందించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాల సలహాలు, సూచనలను పరిగణన లోకి తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, అనవసరమైన యాప్‌ల భారాన్ని తగ్గించి, పూర్తి స్థాయి బోధనపైనే దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పేరెంట్స్ కమిటీలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. రాబోయే సమీక్షలో మూసివేసిన పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఎన్ని నిధులు అవసరమవుతాయనే అంశంపై అధికారులను వాకబుచేశారు.

గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు పెద్దఎత్తున విద్యార్థులు బదిలీ కావడానికి గల కారణాలు అన్వేషించి సమగ్ర నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. దీంతో పాటు చిల్డ్రన్ లెర్నింగ్ అవుట్ కమ్స్, విద్యా ప్రమాణాల పెంపునకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై సమగ్రంగా చర్చించారు.

విద్యా ప్రమాణాల పెంపునకు దేశంలో అత్యుత్తమ విధానాలు ఎక్కడ అమలవుతున్నాయో అధ్యయనం చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా జర్మనీ, ఆస్ట్రియాతోపాటు పలు అభివృద్ధి చెందిన దేశాల విద్యా వ్యవస్థలను మంత్రి ప్రస్తావించారు. రాయలసీమ ప్రాంతంలో ఎక్కడ పాఠశాలల కొరత ఉంది, ఎక్కన నూతన పాఠశాలలు ప్రారంభించాలనే అంశాలపైనా ఈ సమావేశంలో అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు.

ఈ సమీక్షా సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కోన శశిధర్, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాస రావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నిధి మీనా తదితరులు పాల్గొన్నారు.

## ఒకటి రెండు రోజుల్లోనే పింఛన్ల పంపిణీ

- సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి
- ఊరికి దూరంగా కట్టిన సచివాలయాల మీద నివేదిక ఇవ్వండి
- రాజీనామా చేసి కూడా సెల్‌ఫోన్లు, సిమ్ కార్డుల స్వాధీనం చేయని వారిపై చర్యలు తీసుకోండి
- సచివాలయాలు, పంచాయితీల మధ్య సమన్వయ లోపాన్ని సవరించాలి
- గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులతో మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి సమీక్ష
- సమస్యలన్నింటిపై సమగ్ర నివేదికకు ఆదేశాలు

అమరావతి,మహానాడు
జూలై ఒకటోతేదీన జరిగే పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగడానికి వీల్లేదని గ్రామ, వార్డు సచివాలయ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన వెంటనే ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇప్పటిదాక లక్షా 9వేల మంది వాలంటీర్లు రాజీనామా చేశారు సరే.. రాజీనామా చేసి కూడా సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేయని వారి సంగతేంటని ప్రశ్నించారు. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.

చాలాచోట్ల గ్రామ, వార్డు సచివాలయ భవనాలు ఊరికి దూరంగా, ప్రజలకు ఏవిధంగానూ అందుబాటులో లేకుండా ఉండటంతో అవన్నీ అసాంఘిక కార్యకలాపాలకు



నిలయంగా మారాయని, అలాంటి వాటిపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అధికారులను కోరారు.

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులందరి సెలవుల మంజూరుపై ఒక కచ్చితమైన విధానాన్ని రూపొందించాలని చెప్పారు. సచివాలయాలు జారీ చేసే సర్టిఫికెట్లు, ఇతర సర్వీసు పత్రాలపై పాత లోగోలు లేకుండా జాగ్రత్త పడాలని ఈ విషయంలో ఎక్కడైనా అలసత్వం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే సచివాలయ భవనాల మీద గత ప్రభుత్వ లోగోలు, ఫోటోలు తొలగించి వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని ఉంచాలని సూచించారు.

రాష్ట్రంలో చాలా చోట్ల గ్రామ సచివాలయాలకు, పంచాయితీలకు మధ్య సమన్వయం లేదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం ఇతర శాఖ అధికారులు, ప్రజాప్రతి నిధులను సైతం సంప్రదించి అవసరమైతే ఒక కమిటీ వేసుకుని సమన్వయాన్ని సాధించాలని కోరారు.

గ్రామ, వార్డు సచివాలయాల రోజు వారి వ్యవహారాలను పరిశీలించేలా మండల స్థాయిలోనే ఒక అధికారికి బాధ్యతలు అప్పజెప్పే దిశగా కూడా ఆలోచనలు చేయాలని మంత్రి ఆదేశించారు. రక్త హీనత, పోహక ఆహార లోపం, బడి బయటి పిల్లలు, పాఠశాలల్లో మౌలిక వసతులు వంటి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలని కూడా ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ, వార్డు సచివాలయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ , ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదీన్ , డైరెక్టర్ శివప్రసాద్ రాష్ట్రంలోని సచివాలయాల ప్రస్తుత పరిస్థితి మీద రూపొందించిన సమగ్ర సమాచార నివేదికను మంత్రికి సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డా. అభిశేక్ గౌడ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాలన మారింది.. పద్ధతి మారాలి

- ప్రభుత్వం మారినా అధికారులు పాత ధోరణి వీడరా?
- విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు
- ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఫోటో కార్యాలయంలో లేకపోవడంపై అసహనం



నరసరావుపేట,మహానాడు:
ప్రభుత్వం మారి 22 రోజులైనా ఇంకా అధికారుల వైఖరి మారకపోతే ఎలాగని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా చేస్తున్నా..

ఇంకా ఏర్పాటు చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం మారి ఇన్ని రోజులైనా ఎందుకు ఇంకా ఏర్పాటు చేయలేదని సిబ్బందిని ప్రశ్నించారు.గతంలో జగన్ రెడ్డి ఫోటోలు ఒక్క రోజులోనే ఏర్పాటు చేశారని,ఇప్పుడు ఎందుకు ఇంత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు.ఈ మేరకు ఎలక్ట్రిక్ డీఈకి ఫోన్ చేసి ప్రశ్నించారు.ప్రభుత్వం మారింది, అధికారుల పద్ధతులు కూడా మారాలని,ప్రజల కోసం,ప్రజాస్వామ్య బద్ధంగా పని చేయడం అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే డా.చదలవాడ సూచించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 27, జూన్ 2024




### అమితాబ్, కమల్ హాసన్‌ను 39 సంవత్సరాల తర్వాత

## ఒకచోట చేర్చిన 'కల్కి 2898 ఎడి'

హైలీ యాంటిసిపేటెడ్ మాగ్నమ్ ఓపస్ కల్కి 2898 ఎడి యూనిక్ స్టోరీ లైన్, థీమ్, బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్ తో ఇండియన్ సినిమాలో చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. విడుదలకు ఒక్క రోజు మిగిలి ఉన్న నేపథ్యంలో ఈ సినిమా అన్ని రైట్ రీజన్స్ తో సంచలనం సృష్టిస్తోంది. కల్కి 2898 ఎడి మోస్ట్ ఎక్సయిటింగ్ అంశాలలో ఒకటి ఇండియన్ సినిమాకు చెందిన ఇద్దరు లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ 39 సంవత్సరాల తర్వాత రీయూనియన్ కావడం. వీరిద్దరూ 1985 కల్ట్ క్లాసిక్ గెరాఫ్తార్‌లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. బ్రదర్స్ కరణ్, కిషన్ పాత్రలను పోషించారు. సెప్టెంబరు 13, 1985న విడుదలైన ఈ చిత్రం నేటికీ అందరికీ ఇష్టమైన క్లాసిక్‌గా నిలిచింది. కల్కి 2898 ఎడిలో కమల్ హాసన్ సుప్రీం యాస్కిన్ పాత్రను పోషించారు. ఈ క్యారెక్టర్ లో కమల్ హసన్ లుక్, గెటప్ అందరినీ చాలా సర్ప్రైజ్ చేసింది.

సుప్రీం యాస్కిన్ క్యారెక్టర్ లో కమల్ హసన్ మేకోవర్ అన్ బిలివబుల్ అండ్ స్టన్నింగ్ గా వుంది. మునుపెన్నడూ చూడని మైండ్ బ్లోయింగ్ అవతార్ లో అద్భుతంగా అలరించబోతున్నారు కమల్ హసన్. ఇందులో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ గా కనిపించనున్నారు. ఈ లెజెండరీ స్టార్స్‌ని ఒకే ఫ్రేమ్‌లో కలిపి ఈ చిత్రం అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. రెండు పాత్రల గ్లింప్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి, చాలా ఆసక్తిని రేకెత్తించాయి, సినిమా కోసం అంచనాలను పెంచాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ ఎక్సయిట్మెంట్ పెరుగుతూనే ఉంది. కల్కి వినూత్న కథాంశం, స్టార్-స్టడెడ్ లైనప్‌తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ఆన్-స్క్రీన్ రీయునియన్ చూసే అవకాశం కోసం అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## 'డబుల్ ఇస్మార్ట్'

## టైటిల్ సాంగ్ షూటింగ్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ మూవీకి సీక్వెల్ గా 'డబుల్ ఇస్మార్ట్" తో తిరిగి వస్తున్నారు. ఈ కొత్త వెంచర్ గ్రిప్పింగ్ స్టోరీలైన్, హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఎక్సయిట్మెంట్, ఎంటర్టైన్మెంట్ ని న్యూ లెవల్ కి పెంచుతుందని ప్రామిస్ చేస్తోంది. సంజయ్ దత్ విలన్ గా చేరడం వలన స్టార్ పవర్ లేయర్ ని యాడ్ చేస్తూ ఈ ప్రాజెక్ట్ ఇండియన్ సినిమాస్ లో మోస్ట్ ఎవైటెడ్ మూవీస్ లో ఒకటిగా నిలిచింది.

ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు, ఇది సినిమా విడుదలకు పెర్ఫెక్ట్ టైం. ఈరోజు 50 రోజుల కౌంట్‌డౌన్‌ను మార్కింగ్ చేస్తూ మేకర్స్ రామ్ పోతినేని స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. తన ఊజ్ స్వాగ్ %డ% స్టైల్ తో శంకర్ పాత్రకు ప్రాణం పోశారు రామ్ పోతినేని. టైటిల్ సాంగ్ షూట్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది, ఇది ప్రేక్షకులకు విజువల్, ఆడిటరీ ట్రీట్ ఉండేలా చూసేందుకు టీమ్ కేర్ తీసుకుంటుంది. పక్కా చార్ట్‌బస్టర్ అయ్యే ఈ పాటలో రామ్ పోతినేని సిగ్నేచర్ ఎనర్జిటిక్ స్టైల్‌లో ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ మూవ్‌లు, విజువల్స్ అద్భుతంగా ఉండబోతున్నాయి.

## 14 చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్




మెట్ల రాయల్ పిక్చర్స్ పతాకంపై లక్ష్మీ శ్రీనివాస్ దర్శకత్వంలో, సుబ్బారావు రాయన మరియు శివకృష్ణ నిచ్చన సంయుక్తం గా నిర్మించిన చిత్రం 14. ఈ చిత్రం జులై 5న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది, ఈ సందర్భంగా చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను డైరెక్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ డైరెక్టర్ వీర శంకర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వీరశంకర్ మాట్లాడుతూ అద్భుతమైనటువంటి స్క్రీన్ ప్లేతో సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అయినటువంటి "14" చిత్రం కచ్చితంగా మంచి హిట్ కొడుతుంది. కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కించడం చాలా ఆనందమని కొనియాడారు. రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం లో నోయల్, విషాక ధీమాన్ ప్రధాన పాత్రలు పోషించగా.. రతన్, పోసాని కృష్ణ మురళి,శ్రీకాంత్ అయ్యంగర్, రూపాలక్ష్మి తదితరులు నటించారు. ఈ చిత్రానికి కళ్యాన్ నాయక్ పాటలు అందించగా ఆదిత్య భార్గవ్ మాటలు రాశారు..

## 'మట్కా' కోసం 15 కోట్లతో వింటేజ్ వైజాగ్ సెట్‌లు



వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'మట్కా' ప్రస్తుతం మూడో షెడ్యూల్ జరుపుకుంటోంది. ఇది 35 రోజుల లాంగ్ షూటింగ్ షెడ్యూల్, ఈ ఒక్క ఫేజ్ కే 15 కోట్ల మ్యాసీవ్ బడ్జెట్‌ను కేటాయించారు. ప్రొడక్షన్ టీం వింటేజ్ వైజాగ్ లోకేషన్స్ ని రామోజీ ఫిల్మ్ సిటీ (ఆర్‌ఎఫ్‌సి)లో మ్యాసీవ్ సెట్‌లలో రిక్రియేట్ చేస్తోంది. ప్రేక్షకులకు అథెంటిసిటీ, గ్రాండియర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే లక్ష్యంతో టీం వర్క్ చేస్తోంది. 'మట్కా' హై బడ్జెట్ పాన్-ఇండియా చిత్రంగా రూపొందుతోంది. వింటేజ్ సెట్లలో ఇన్వెస్ట్మెంట్ విజువల్ వండర్‌ని అందిస్తోంది. వైజాగ్‌లోని ఎసెన్స్‌ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సెట్‌లు సినిమా హైలైట్‌లలో ఒకటిగా నిలుస్తాయి. మేకింగ్ వీడియో ఇంటెన్సివ్ ప్రీ-ప్రొడక్షన్, గ్రాండ్-స్కేల్ మేకింగ్‌ను ప్రజెంట్ చేసింది. ఇందులో వరుణ్ తేజ్ గ్లింప్స్ కూడా చూపించారు. వెర్సటైల్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకునే వరుణ్ తేజ్ 'మట్కా'లో మరో మరపురాని పాత్రకు జీవం పోయనున్నారు. ఈ చిత్రంలో అతని పాత్ర దేశ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించబోతోంది. దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు కరుణ కుమార్ మ్యాసీవ్ స్క్రిప్ట్‌ను రూపొందించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరా ఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది.



## మారేడుమిల్లిలో స్వయంభూ కొత్త షెడ్యూల్

నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ' మారేడుమిల్లిలోని బ్యూటీఫుల్ లోకేషన్స్ లో కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైయింది. మారేడుమిల్లిలోని దట్టమైన అడవులలో నిఖిల్ పై కొన్ని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశాలు నెరేటివ్ కి కీలకం, ఛాలెంజ్ తో కూడిన లాండ్ స్కేప్ మూవీ అథెంటిసిటీ, ఇంటన్సిటీని పెంచుతుంది. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న 'స్వయంభూ' నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ప్రామిస్ చేస్తూ గ్రాండ్ స్కేల్ లో తెరకెక్కుతున్న పీరియాడికల్ ఫిల్మ్. నిఖిల్ లెజెండరీ వారియర్ పాత్రను పోషిస్తున్నారు, ఈ పాత్ర కోసం నిఖిల్ ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. పాత్ర పట్ల అతని అంకితభావం, డైనమిక్ పెర్ఫార్మెన్స్ ని తెరపైకి తీసుకొస్తోంది. ఈ మూవీ లో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాకరన్ ప్రొడక్షన్ డిజైనర్.

### నేను-కీర్తనతో చిమటా రమేష్ బాబు

## విజయభేరి మ్రోగించాలి!!



"ఏ భాషలోనైనా డైరెక్టర్స్ కమ్ హీరోస్ చాలా అరుదుగా ఉంటారు. చిమటా రమేష్ బాబు హీరోగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన "నేను - కీర్తన" ట్రైలర్, సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. మరీ ముఖ్యంగా నేను విడుదల చేసిన ఐటమ్ సాంగ్ థియేటర్స్ లో కచ్చితంగా విజిల్స్ వేయిస్తుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు ప్రముఖ నటులు - మాజీ పార్లమెంటు సభ్యులు - జయభేరి అధినేత మాగంటి మురళీమోహన్. "నేను - కీర్తన" చిత్రం నుంచి "కొంచెం కొంచెం గుడుగుడు గుంజం" అనే ఐటమ్ సాంగ్ ను మురళీమోహన్ ఆవిష్కరించారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్ బాబు ("సి. హెచ్. ఆర్")ను దర్శకుడిగా పరిచయం చేస్తూ... చిమటా రమేష్ బాబు (సి. హెచ్. ఆర్) - రిషిత - మేఘన హీరోహీరోయిన్లుగా... చిమటా జ్యోతిర్మయి (యు. ఎస్. ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన "నేను-కీర్తన" చిత్రాన్ని అతి త్వరలో విడుదల కానుంది. సినిమాలు, స్థిరాస్తి, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రతిభాశాలి మాగంటి మురళీమోహన్ తమ చిత్రం నుంచి ఐటమ్ సాంగ్ విడుదల చేసి, తమ సినిమా ఘన విజయం సాధించాలని అభిలషించడం పట్ల చిత్ర దర్శకుడు కమ్ కథానాయకుడు చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144